


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 16, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు


మావోయిస్టు మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు

# సహదేవ్ సోరేన్.. ఎన్‌కౌంటర్



**మరో ఇద్దరు టాప్ కమాండర్ల హతం.. మూడు ఎకె 47లు, మందు గుండు సామాగ్రి స్వాధీనం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త: దేశంలో అంతర్గత భద్రతకు విప్లవ పార్టీల వల్ల ముప్పు వాటిల్లుతున్నదని, ఇది అభివృద్ధికి ఆటంకంగా మారిందని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్ పేరుతో తలపెట్టిన మావోయిస్టుల ఏరివేత కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అనుకున్నంత పని నిత్యం దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో, ఎక్కడో ఒక చోట ఎన్‌కౌంటర్‌ల పరంపర కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగానే సోమవారం ఉదయం జార్ఖండ్ రాష్ట్రంలోని అజారిబాగ్ జిల్లా గోర్హర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతిత్రి దండకారణ్యంలో కోబ్రా స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు పక్కా సమాచారంతోనే ఆ ప్రాంతంలో కుంబింగ్ నిర్వహిస్తుండగా, మావోయిస్టులు తారాస పడడంతో ఇరువర్గాల మధ్య జరిగిన హోరాహోరు ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ సోరేన్ మృతి చెందినట్లు ఆయనపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

మరో ఇద్దరు టాప్ మావోయిస్టు సీనియర్ కమాండర్లు హతమైనట్లు ఆ జిల్లా ఎస్పి హర్వీందర్ సింగ్ మీడియాకు వెల్లడించారు. కాల్పులు జరిగిన అనంతరం దట్టమైన అటవి ప్రాంతంలోని సంఘటన స్థలంలో మూడు ఎకె 47 రైఫిళ్లు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఆ అభయారణ్య ప్రాంతం ఇంక కోబ్రా బలగాల చేతుల్లోనే కుంబింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గడిచిన నెల రోజుల కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో


2 లో..






2 లో..


# నిత్యం వివాదాలకు నిలయం ఆ ప్రయివేట్ ఆస్పత్రి

**రోగులతో సిబ్బంది అసభ్య ప్రవర్తన**

**తాజాగా మహిళా రోగిపై ల్యాబ్ టెక్నీషియన్ లైంగిక వేధింపు**

**పోలీసులను ఆశ్రయించిన సదరు మహిళ**

**నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు**

**సకాలంలో స్పందించిన పోలీసులపై వెల్లువెత్తిన ప్రశంసల పర్వం**

**పొరపాటున పోయినా పెద్ద బడ్జెట్‌తో వైద్యం**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

రాను రాను కొందరు ప్రబుద్ధుల వికృత చేష్టలతో గౌరవప్రదమైన వైద్య వృత్తికి తీవ్ర కలాంకం తెస్తున్నారు. డబ్బులు ఉన్నాయనే ధీమానో ... ఉన్నది వైద్యవృత్తిలో అన్న అహంకారము తెలియదు.... ఇష్టారీతిన ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయడం...! జరగరానిది జరిగితే చేతులు దులుపుకోవడం...! ఆస్పత్రులలోని సిబ్బందిని




2వ పేజీలో...


# రైతులను నిండాముంచిన.. కల్తీ వరి విత్తనం

**కల్తీ విత్తనాల బారిన కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాల రైతులు**

**2వేల ఎకరాల్లో వెయ్యి మంది రైతులకు నష్టం**

**కల్తీ వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే**

సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

నకిలీ ఎరువులు కల్తీ వరి విత్తనాలను విక్రయిస్తున్న డీలర్లపై, విత్తనాలు తయారు చేసే కంపెనీలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో

# ఫిర్యాదుదారుని నిరసన

**కమిషనర్ తక్షణ స్పందన**

**ప్రజావాణి సభలో ఆకస్మిక నిరసన**

**నేలపై కూర్చొని ఆవేదన వ్యక్తం**

**సమస్య విన్న కమిషనర్ హామీ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త , సెప్టెంబర్ 15: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి



# మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ సోరెన్ ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర కమిటీ నాయకులు పలువురు మృతి చెందగా, అప్పటికే కోలుకోలేని దెబ్బతో సతమతమవుతున్న మావోయిస్టు పార్టీ జార్ఖండ్‌లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌తో మరింత చావుదెబ్బ తీసినట్లయింది.

మరో ఇద్దరు టాప్ కమాండర్లు రఘునాథ్ హెంబరం అలియాస్ చెంచల్ దండకారణ్య స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడని, మరో జోనల్ కమిటీ సభ్యుడు విర్సన్ గంజల్ అలియాస్ రాం కిలేవాన్‌లపై ఒకరిక్కరిపై 50లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ యేడు జూలై మాసంలో జార్ఖండ్ దండకారణ్యంలో కోబ్రా స్పెషల్ పార్టీ భద్రత బలగాలు కగార్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా, అందులో ఒక జవాన్‌ను కిడ్నాప్ చేసి, హతమార్చిన సంఘటనలో కేంద్ర కమిటీ సభ్యుడు సహదేవ్ పేరు బయటకు వచ్చినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. చాలా కాలంగా మావోయిస్టు బలగాలు సహదేవ్ సోరెన్ ఆధ్వర్యంలో జార్ఖండ్ ప్రాంతంలో ఎదో పెద్ద ఆపరేషన్‌కు ప్లాన్ చేస్తున్నట్లు పక్కా సమాచారం పోలీస్ వర్గాలకు అందినట్లు ఎస్పి హర్విందర్ సింగ్ మీడియాకు తెలిపారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టుల కిట్ బ్యాగులు, మందుగుండు సామాగ్రి, ఇతర ఎలక్ట్రానిక్ పరకరాలు పోలీసులు ప్రదర్శించారు. ఈ సంఘటనతో జార్ఖండ్ రాష్ట్రంలో తీవ్ర భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

### అన్నంత పనిచేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా..

దేశంలో ఎక్కడ కూడా అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా దేశం నలుదిక్కుల అభివృద్ధి జరిగేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విధివిధానాలలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులతో పలుమార్లు జరిపిన చర్చలలో 2026 మార్చి 31కల్ల మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో పికిలించివేయాలని, అందరు సమన్వయంతో పనిచేయాలని పలుమార్లు చెప్పిన ఆ మాటలకు రెండు సంవత్సరాల కాలంలో 50సంవత్సరాలుగా దండకారణ్యంలో వట వృక్షంలా ఎదిగిపోయిన మావోయిస్టు పార్టీని భద్రత బలగాలు అభయారణ్యాన్ని కగార్ అపరేషన్‌లో భాగంగా అనువనువు జల్లెడ పడుతూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్న మాటలను నిజం చేస్తూ, ఇప్పటికి వందలాది మంది మావోయిస్టులను అందులో 200మంది అగ్రనేతలను అంతమొందించడంలో మావోయిస్టు పార్టీ ఆయా రాష్ట్రాల పరిధిలో, అటు మైదాన ప్రాంతంలో కనుమరుగుకాగా, కర్రెగుట్టలాంటి దండకారణ్యంలో భద్రత బలగాల డేఘా కండ్ల నిఘా వ్యవస్థకు అనుకున్న లక్ష్యంగా అగ్రనేతలపై గురిపెట్టి పిట్లల్లా నేలరాలిపోతుండడంతో, ఆ పార్టీ అంతర్గత వ్యవస్థ సమాచార లోపంతో చత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చెట్టుకొకరు, పుట్టకొకరుగా చిన్ని భిన్నంగా మారిపోయారు. 2026 మార్చి 31ని దృష్టిలో పెట్టుకుని దేశంలోని మావోయిస్టు పార్టీ కేంద్ర కమటీ నాయకులను ఆయా రాష్ట్రాల ప్రధాన నాయకులను భద్రత బలగాలు మరి మరి గురిపెట్టి ఎన్‌కౌంటర్‌లలో ఏరిపారేస్తుంటే కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలు, ఆ దిశగానే అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదిఎమైనప్పటికి కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకులు పలుచోట్ల అనేక కారణాలతో లొంగిపోవడాలు, కిందస్థాయి క్యాడర్‌లో మనోధైర్యం తగ్గి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వందల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతుండడంతో విప్లవ గ్రూప్‌ల మనుగడ రానున్న రోజుల్లో ఎలా ఉంటుందో.. ? నన్న ఆలోచనలతో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, కవులు, కళకారులు, కార్మికులు, కర్షకులు, రాజకీయ విశ్లేషకులు, సామ్రాజ్యవాదులు నిత్యం ఆలోచనలతో మునిగితేలుతున్నారు.

---

# నిత్యం వివాదాలకు నిలయం ఆ ప్రైవేటు ఆసుపత్రి

(మొదటి పేజీ తరువాయి..)

అదుపులో ఉంచుకోకపోవడం వంటివి వీరి పనితీరుకు అద్దం పడుతున్నాయి. ఈ తరహాలో భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల ఓ ప్రైవేటు ఆసుపత్రి నిత్యం వివాదాలకు కేంద్ర బిందువు అవుతుంది. గతంలో సైతం అనేక వివాదాలు ఈ ఆసుపత్రిలో చోటుచేసుకున్నా సామ దాన దండోపాయాలు ఉపయోగించి పడిన మచ్చను చెరిపే ప్రయత్నం చేస్తుంటారనే విమర్శలు సైతం లేకపోలేదు.అదేవిధంగా ఆ వైద్యుడికి ఉన్న మంచి పేరుతో పొరపాటున ఈ ఆసుపత్రికి ఏ రోగైన వస్తే గంటల తరబడి ఎదురు చూపించి లేనిపోని అనుమానాలు కలిగించి అధిక మొత్తంలో డబ్బులు గుంజుతారనే ఆరోపణలు సైతం లేకపోలేదు..

ఇక సిబ్బంది విషయానికొస్తే త్వరితగతిన డాక్టర్ అపాయింట్మెంట్ ఇప్పిస్తామని, మందులు చౌకగా మాకు తెలిసిన దుకాణంలోనే ఇప్పిస్తామని మమ్మల్ని కొంచెం చూసుకోవాలని నిస్సాహాయులు అయిన రోగులతో బేరం కుదుర్చుకొని వారిచ్చే ముడుపులను పట్టి వారితో నడుచుకుంటారని, లేదంటే అమర్యాదగా ప్రవర్తిస్తుంటారని ఆరోపణలు సైతం లేకపోలేదు.

తాజాగా మహిళా రోగిపై ల్యాబ్ టెక్నీషియన్ లైంగిక వేధింపు

కాగా నిత్యం వివాదాలకు మారిన ఇదే ఆసుపత్రిలో మరో దిక్కుమాలిన ఘటన వెలుగు చూసింది. ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి లోని కలిమెలకు చెందిన మధుమిత అనే వ్యాధిగ్రస్తురాలు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి రాగా... ముందుగా వైద్య పరీక్షలు చేసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో సదరు మహిళ సూచన మేరకు అదే ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్ వద్దకు వెళ్ళగా అక్కడ మద్యం మత్తులో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ శివశంకర్ అనే వ్యక్తి ఇంజక్షన్ వేసే క్రమంలో తాకరాని చోట తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో ఆగ్రహించిన మహిళ ఆసుపత్రి వర్గాలకు ఫిర్యాదు చేయగా... పట్టించుకోకపోవడమే కాకుండా... ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలువురు సిబ్బందితో శాంతింప చేసే ప్రయత్నం చేశారు. కానీ బాధిత పోలీసులను ఆశ్రయించి విషయం విన్నవించింది. దీంతో స్పందించిన పోలీసులు నిందితుడు శివశంకర్‌ని అదుపులోకి తీసుకొని సెక్సువల్ హెరాస్మెంట్ బి. ఎన్. ఎస్. 74,75,78 కింద పట్టణ ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### సకాలంలో స్పందించిన పోలీసులపై వెల్లువెత్తిన ప్రశంసల పర్వం

అసలే ఆదివారం సుమారు రాత్రి తొమ్మిది గంటల సమయం... అయినా కూడా ఒక మహిళ పోలీస్ స్టేషన్ కు వచ్చి నాకు ఇక్కడ బాధ కలిగిందని విన్నవించగా క్షణాల వ్యవధిలో ఘటన స్థలంలో వాలిపోయి నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం పట్ల పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం పట్టణ సీఐ గా ఎం.నాగరాజు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి లా అండ్ ఆర్డర్ అమలు చేయడంలో సఫలీకృతం అవుతున్నారని, ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా తప్పు చేసిన వారికి శిక్ష పడే విధంగా కృషి చేస్తుండడం హర్షానీయమని పలువురు కొనియాడుతున్నారు.

---

# రైతులను నిండా ముంచిన కల్తీ వరి విత్తనం

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టుకొని ఏదో ఒక మూలన రైతుల్ని ఆయా షాపుల డీలర్లు, విత్తన కంపెనీలు మోసం చేయక తప్పడం లేదు. తాజాగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏం సూరూమండలం, కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాలకు చెందిన రైతులను వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 2782 రకంవరి విత్తనంరైతులను నిలువునా ముంచిన వైనం వెలుగు చూసింది. పై గ్రామాలకు చెందిన సుమారు 1500 మంది రైతులు దాదాపు రెండు వేలఎకరాలకు పైగా ఈ వరి వంగడం షాపులడీలర్ల మాటలు విని పంట సాగు చేశారు. వాస్తవంగా ఈ పంట 150 రోజులకి దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం 80 రోజులకే వరి కంకులు పొట్ట దశకు వచ్చి ఈనడంతో ఈ వరి విత్తనంకల్తీదిగా రైతులు గుర్తించి ఆశ్చర్యపోయారు. ఈ విత్తనం నాటటానికి ఎకరానికి 20 నుంచి 25 వేల వరకు ఖర్చు చేసి రైతులు సాగుచేసిన ఈ పంట అనుకున్న టైం కన్నా ముందుగా 30 నుంచి 40!! కల్తీ విత్తనం కలవడం వల్ల వరి వీనటంతో ఈ విత్తనం వల్ల లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదు షాపుల నుంచి రైతులకు పంపిణీ చేసిన విత్తనం... వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 27 82 వరి వంగడం విత్తనాన్ని సత్తుపల్లి పట్టణంలోని పార్థసారథి ట్రేడర్స్,టీఎస్ ఆగ్రోస్ నారాయణపురం, అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ ట్రేడర్స్, కందుకూరు గ్రామంలోని ధనలక్ష్మి, శ్రీలక్ష్మి ట్రేడర్స్ దుకాణాల నుంచి కందుకూరు భరణ పాడు మర్లపాడు గ్రామాలకు చెందిన రైతులకు ఈ వరి వంగడం విత్తనాల్ని రైతులకు సరఫరా చేసినట్లు వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏవో రామ్మోహన్ రావులు సోమవారం ప్రభాతవార్త కు తెలిపారు. రైతుల నుంచి ఎవరెవరికి ఎన్ని ఎకరాలు ఈ వరి వంగడం వల్ల నష్టం జరిగింది వివరాలు తీసుకుంటున్నామని, రైతుల దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా వరంగల్ శాస్త్రవేత్తల ద్వారా కల్తీ జరిగిన ఈ వరి పంటలను పరిశీలించి ర్యాండంగా సేకరించి పరీక్షలకు పంపనున్నట్లు వారు తెలిపారు. వరి పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే.... సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏం సూర్ మండలం కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాల్లో కల్తీ వరి వంగడాలు సాగు చేసి నష్టపోయిన బాధిత రైతుల వరి పొలాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు, సత్తుపల్లి ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. రైతులకు ఈ కల్తీ వరి వంగడం వల్ల జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలన చేసి నివేదికను తెప్పించుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే దంపతులు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కల్తీ విత్తనాలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం ద్వారా తగు చర్యలు తీసుకోవడానికి వెనకాడే ప్రసక్తి లేదని ఆమె అన్నారు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో రాజారావు, ఏవో రామ్మోహన్రావు, తాసిల్దార్ మాణిక్యరావు, ఎస్సై కవిత, కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, ఫైజుద్దీన్, చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు అనధికారులు రైతులు పాల్గొన్నారు.

---



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి కే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలిచారు

కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



కామేపల్లి 108 పైలెట్ రాయల రామారావు బాధ్యతాయుతంగా నమర్ధవంతంగా విధులు నిర్వహించి పైలెట్ వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ నెల్లూరి చందన,108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ దుర్గాప్రసాద్,సతీష్ అన్నారు.పైలెట్ రాయల రామారావు ఉద్యోగ విర మణను పురస్కరించుకొని స్థానిక వైద్యశా లలో సోమవారం నిర్వహించిన కార్యక్ర మంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొ ని ప్రసంగించారు.శాలువా కప్పి సత్కరించి సేవలను అభినందించారు.రాయల రామారావు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు.వారిని ఆదర్శంగా తీసుకొని సిబ్బంది మరింతగా కృషిచేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి 108 సిబ్బం ది బొల్లు లింగమూర్తి,పోతబోయిన సుధా కర్,కొండా ప్రసాద్,రవీందర్,గ్రామ పెద్దలు పోలూరి రామచంద్రయ్య, భాగం రామా రావు,ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఇబ్రహీం,హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 108 సిబ్బంది పాల్గొని రాయల రామారావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.

## వసతి గృహాల్లో వంట వండే కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

వసతి గృహాల్లో వంట వండే కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సి ఐ టి యు మండల కార్యదర్శి బాదా వత్ శ్రీను డిమాండ్ చేశారు.సోమవారం కామేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి వసతి గృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లో వంట వండే కార్మికుల కనీస వేతనం 18000 ఇవ్వాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వేతనా లు సరిగా ఇవ్వక పోవడంతో వసతి గృ హ విద్యార్థులకు వంట ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు.కార్మికుల సమస్యలు పరిష్కార కోసం దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామని వెల్లడించా రు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన 10 మంది గ్రామ పరిపాలన అధికారులు

కామేపల్లి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పరిపాలన అధికారులు (జీపీవో) లు సోమవారం విధులలో చేరారు.కామేపల్లి మండలంలో మొత్తం 10 క్లస్టర్స్ కు గాను 10 మందిని నియమించారు.దీంతో 10 మంది జాయిన్ అయ్యారు.వా రంతా తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ కు రిపోర్టు చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ క్లస్టర్ వారీగా జీపీవో లకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రఫీ,మండల రెవిన్యూ ఇన్సె పెక్టర్స్ విజయ,విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదును చేయించు కోవాలి

కామేపల్లి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:

రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని కామేపల్లి వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి బి.శ్రీ కన్య కోరారు.సోమవారం కామేపల్లి రెవెన్యూ పరిధిలో ని తాళ్ళగూడెం,టేకులతండ గ్రామాలలో పంట నమోదు కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఏ ఈ ఓ శ్రీ కన్య మాట్లాడుతూ ప్రభుత్వానికి సిసిఐ ద్వారా ప్రత్తి కొనుగోలు, పిఆర్సి ద్వారా వరి కొను గోలు,రైతు భరోసా పొందాలంటే పంట నమోదు ఖచ్చితంగా చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అక్టోబర్ మొదటి వారం లోపు పంట నమోదు పూర్తి చేసుకోవా లని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు నల్లమోతు మురళీ,ఎముకపాటి నాగ య్య,వేముల కోటేశ్వరరావు,సపావట్ బా వుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపు కోసం తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



తల్లాడ, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వికలాంగులు, వృద్దులు, వితంతువుల పెన్షన్ పెంచాలంటూ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముట్టడించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు గుడిబండ్ల సురేష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, చల్లా నాగులు సంఘీభావం తెలపగా మోదుగు కృష్ణ, ఎక్కిరాల నాగేశ్వర రావు, రావూరి కృష్ణ, ఎక్కిరాల రవిబాబు, మేడి కృష్ణ, ఎన్ఎం సీతమ్మ, కొత్తపల్లి సుధాకర్, వృద్దులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనము ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు.

.వైరా సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:



వైరా సాయిబాబా గుడి సమీపంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది.వైరా నుంచి ద్విచక్ర వాహనంపై తల్లాడ వైపు వెళ్తున్న మోదుగు శ్రీనివాస్(33) తల్లాడ నుంచి ఖమ్మం వెళుతున్న కారు బలంగా ఢీకొనడంతో.ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న శ్రీనివాస్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు పోలీసు లకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్, ఎస్సై పవన్ కుమార్ చేరుకొని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## మండల నూతన మెకానిక్‌ల కమిటీ

కారేపల్లి,సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండల ఎలక్ట్రిషన్లు,మోటార్ మెకానిక్ ల నూతన కమిటీని సోమవారం ప్రకటించారు. అధ్యక్షులుగా భోగిళ్ళ వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా షేక్ ఖాజావలి, కార్యదర్శిగా కేత మల్ల శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శిగా కుమ్మరి నవ కిషోర్,కోశాధికారిగా వేములపల్లి కృష్ణ ప్రసాద్,ప్రచార కార్యదర్శులుగా కేపృథ్వీరాజ్,షేక్ మజీద్ పాషా,యాకూబ్ పాషా, సలహాదా రులుగా బొందల వెంకటేశ్వర్లు,భూక్య హుస్సేన్,పిట్టల నాగరాజు, ఖీరీ. మీరాల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు,మోటార్ సైకిల్ మెకానికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఎలక్ట్రీషియన్లు,మోటార్ సైకిల్ మెకానికులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపుకై వికలాంగుల గర్జన

కొణిజర్ల సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:

ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని మండల తాసిల్దార్ కార్యాలయం ముందు వందలాది ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వికలాంగులతో కలిసి నిరసన గర్జన ధర్నా చేపట్టినారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బెల్లంకొండ రవి మాదిగ మాట్లాడుతూవికలాంగులకు 6000 రూపాయలు, సమస్త చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెన్షన్లు తక్షణమే పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా లేక రాజీనామా చేస్తారా అని డిమాండ్ చేసినారు. పెన్షన్లు పెంచాలని చెప్పి పెంచకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.పెన్షన్ దారుల 25 డిమాండ్లతో వినతి పత్రాన్ని తహసీల్దార్ అరుణ కి అందించడంతో వెంటనే స్పందించి పెన్షన్ దారుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి నిరసన కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు తాతా సుధాకర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,కొనిజర్ల మండల ఇంచార్జ్ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు బానోత్ సైదులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇలారపు మురళీ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు గోరపుడి బిక్షం బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కొర్లకంటి రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ శీనన్న నాయకులు కిన్నెర వెంకటేశ్వర్లు మాదిగ,విహెచ్పిఎస్ మండల నాయకులు వడ్లమూడి అంజి, ముత్యాలరావు, దుద్దుల్ల కృష్ణ, మల్లెపువ్వు ఉదయ్, బుజ్జి విజయలక్ష్మి మ్మ, వందలాది మంది పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## లారీ కారు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు





అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 15

మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారి పై మొండికుంట గ్రామ శివారులో భద్రాచలం నుండి వరంగల్ వెళ్తున్న కారును కొత్తగూడెం వైపు వెళ్తున్న లారీ మితిమీరిన వేగంతో అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఒకరికి తీవ్ర గాయాలైనవి.క్షతగాత్రులను 108 ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పేకాట స్థావరాలపై పోలీస్‌ల దాడి



కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవా

కల్లూరు మండల పరిధిలోని తూర్పులోకారం గ్రామ శివారులో సోమవారం పేకాటాడుతుండగా సమాచారం మేరకు కల్లూరు ఎస్సై హరిత వారిపై దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ గ్రామాలలో గంజాయి ,పేకాట అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న సమాచారాన్ని అందించాలని అట్టి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు కావున ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ తమ సెల్ నెంబర్ కు సమాచారాన్ని అందించాలన్నారు. ఎలాంటి వారినైనా ఎవరినైనా ఎలాంటి రికమండేషన్ అయినా సహించేది లేదని ఎవరిని వదిలేది లేదని వారు హెచ్చరించారు.

## గుండెపోటుకు గురై ఆర్టీసీ కండక్టర్ మృతి

మధిర సెప్టెంబర్ 15 ప్రభాతవార్త



మధిర ఆర్టీసీ డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న అంబేద్కర్ (58) సోమవారం గుండెపోటుకు గురై బ్రిటి శ్వాస విడిచారు. ఉదయం డ్యూటీ కి వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో గుండెపోటుతో కుప్పకూలి పోయి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి సంఘానికి ప్రతినిధిగామధిర మునిసిపాలిటీ 21 వ వార్డ్ కి చెందిన కాంగ్రెస్ బూత్ నాయకులు ఉన్నారు. ఈయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆర్టీసీ అధికారులు సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## రవాణా పట్టుబడిన లారీధాన్యం అక్రమ రవాణా

గరిడేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన గరిడేపల్లి ఆదివారం అక్రమంగా ధాన్యం రవాణా చేస్తుండగా గరిడేపల్లి పోలీసులు పట్టుకున్నారు. లారీలో తరలిస్తున్న ధాన్యం వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు విషయం సివిల్ సప్లై అధికారులకు పోలీసులు సమాచారం అందించారు. సివిల్ సప్లై అధికారులు గరిడేపల్లి కి చేరుకుని లారీలో ఉన్న ధాన్యం బస్తాలు పరిశీలించారు వాటిలో ప్రభుత్వ సంచులలో ధాన్యాన్ని కొల్హాపూర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్ లోని మండపేటకు తరలిస్తున్నట్టుగా గుర్తించి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అక్రమ ధాన్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ తెలిపారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

### - పలువురు ఇంజనీరింగ్ అధికారులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం



*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*
ఇంజనీర్స్ డే సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులను ఘనంగా సన్మానించారు. మండలంలోని పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, ఐటిడిఏ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, ఎమ్మెన్నార్ ఈజీఎస్ వంటి శాఖలలో అధికారులు ను శాలువాతో సత్కరించి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



*చర్ల ప్రభాతవార్త :*
చర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గంట జగన్ అనే వ్యక్తి కడుపు నొప్పి కారణంగా ఖమ్మం ఆసుపత్రికి తీసుకుని వెళ్లడంతో.., సర్జరీ చేయాల్సిందిగా వైద్యులు చెప్పడం జరిగింది. ఈ పరిస్థితుల్లో, ఆర్థిక భరోసా కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన రూ.10వేలను సంస్థ సభ్యులు ఇర్ప అనసూయ టీచర్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లయన్ నీలి ప్రకాష్, దొడ్డి తాతారావు, మట్టపల్లి సంతోష్ యాదవ్, దొడ్డ ప్రభుదాస్, మండలోజు సత్యనారాయణ, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, గాదెరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి

### - తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగులకు రూ. 6వేలు, చేయూత పెన్షన్ దారులకు రూ. 4వేలు వెంటనే పెంచాలని విహెచ్పిఎస్, సి పి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తహసిల్దార్ ధనియాలా వెంకటేశ్వర్లు కు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ములకలపల్లి రవి, అన్నం సత్తిబాబు మాట్లాడుతూ... ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అనంతరం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పెంచలేదని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాల పోరాటం చేస్తూనే ఉన్నామని, పెన్షన్ పెంచేంతవరకు పోరాటం ఆపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరు సాయిరాం , చైతన్య, దేవరపల్లి రాజేశ్వరి, గడ్డం శ్రీను, సముద్రాల బుజ్జి, ములకలపల్లి సీతయ్య, పి నాగవల్లి, షేక్ హిమాంబి, మంగమ్మ, బొక్క వినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షులు, మేకల లత, మహాజన మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలను, గుండె సుహాసిని మాదిగ, మాదిగ మహిళ మండల అధ్యక్షురాలు, వేల్పుల సూర్యవాణి మాదిగ, మాదిగ మహిళ జిల్లా అధ్యక్షురాలు, బొక్క రాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మంద నవీన మాదిగ, కుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పోటు రంగారావుకు దక్కిన అరుదైన గౌరవం

*సారపాక ప్రభాతవార్త :*
హైదరాబాద్ లో యూత్ ఫర్ ఎంటి కరప్షన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతిభ కనబర్చిన 25 మంది రైతులను సన్మానించడం జరిగింది. ప్రతియేటా ఈ సంస్థ వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహిస్తూ వస్తుంది. బేగంపేట హరిత హోటల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి తెలంగాణా, ఆంధ్ర, ఒడిషా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో 350 ఎకరాలకు పైగా యూకలిప్టస్ సాగు చేస్తున్న భద్రాచలానికి చెందిన రైతు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి పోటు



రంగారావుని సంస్థ సలహాదారులు అయిన మాజీ సిబిఐ జేడీ లక్ష్మీనారాయణ, సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే , పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహులు తదితరులు సన్మానించారు. మంచి అభిరుచి తో వ్యవసాయంలో అభివృద్ధిని సాధించి పలువురికి ఆదర్శంగా నిల్చిన పోటు రంగారావుకు ఈ సందర్భంగా మిత్రులు, పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## ఐటీసీ సేవలు ప్రశంసనీయం

### - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐటీసీ టాయిలెట్స్ ఏర్పాటు




**భద్రాచలం ప్రభాతవార్త :** ఐటీసీ సేవలు ప్రశంసనీయమని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. భద్రాచలం అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐటిసి రూ.44 లక్షల అంచనా వ్యయంతో బాలురకు బాలికలకు విడివిడిగా టాయిలెట్స్ నిర్మాణం చేపట్టింది. ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఐటీసీ పిఎస్పీడీ జనరల్ మేనేజర్ పి శ్యామ్ కిరణ్, ఐటీసీ డిజిఎం చెంగల్ రావుతో కలిసి ఎమ్మెల్యే సోమవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐటిసి విద్యాపరంగా చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జాన్ మిల్టన్, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ , పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా. వి.కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నర్సాపురం హైస్కూల్లో హిందీ దివస్ ఉత్సవాలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం గ్రామంలో గల సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్ని సమైక్యపరిచేటట్లుగా హిందీ భాష ఎంతో ఉపయోగపడుతుందని, జాతీయ సమైక్యత సాంస్కృతిక సాహిత్య రంగాలలో ప్రజలందరినీ కలిసి ఉండేటట్లు హిందీ భాష ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులందరూ జాతీయ సమక్యత ను పెంపొందించే విధంగా

వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం హిందీ భాషా ఉపాధ్యాయులు డాక్టర్ ఎన్ మధుసూదన్ రావు, శేషయ్యల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.





## ఐటీడిఏ పిఓను కలిసిన రామాలయం ఈవో



*భద్రాచలం ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రావు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను ఐటిడిఏ కార్యాలయంలోని పిఓ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అర్చక స్వామికే ఆశీర్వచనాలు ఇచ్చి స్వామివారి ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలోని పి ఓ ఛాంబర్ లో పిఓను కలిసి సీతారామచంద్ర స్వామి దేవస్థానం నకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని ఈఓకి సూచిస్తూ పిఓ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం..

*భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :*




లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా భద్రాచలం, మణుగూరు మండలాలకు సంబంధించిన, పలు శాఖల ఇంజనీర్స్ ని శాలువలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి జటాయు అధ్యక్షులు లయన్ నక్క వెంకన్న, కార్యదర్శి లయన్ బానోతు రాము నాయక్, కోశాధికారి లయన్ కోనారి జయరాజ్, ప్రోగ్రాం చైర్మన్ లయన్ భూక్య బాల్య, లయన్ కోపనాతి శాంతారావు, లయన్ ఎస్.విజయ రెడ్డి, లయన్ బానోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలానికి సంబంధించిన 14 కుటుంబాలు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేయగా 14కుటుంబాలకు గాను మంజూరైన రూ. 3,73,000ల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందించారు. ఆకుటుంబికులు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన రెండు నెలల్లో చెక్కులు వచ్చినందుకు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, మట్టా శివాజీ, కోడి చంటి, మోతుకూరి శ్రీకాంత్, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించే ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**- ఇంజనీర్స్‌డేలో పాల్గొన్న సింగరేణి ఐడరెక్టర్ వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చౌక్‌లో మన భారత దేశం గర్వించే సివిల్ ఇంజినీర్ భారతరత్నమోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి, 58 వ ఇంజనీర్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సంస్థ డైరెక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న ఇంజనీర్‌లను, ఇతర అధికారులను ఉద్దేశించి డైరెక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మోక్షగుండం విశ్వేశ్వరయ్య చాలా నిరాడంబరమైనటువంటి స్థాయి నుంచి ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్లలో ఒకరుగా ఎదగడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. భారతదేశం యొక్క ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి ఆయన జన్మదినాన్ని ఇంజనీర్స్‌డే గా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని, అదేవిధంగా ప్రస్తుత యువత మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకొని ఇంజనీరింగ్ లో ప్రగతిని తీసుకురావడానికి తమ వంతు కృషి చేయడానికి పూనుకోవాలన్నారు. నేడు భారతదేశంలో ప్రతిష్టాత్మకమైనటువంటి ఇంజనీరింగ్ ప్రాజెక్టులను చేపట్టడం కోసం పునాదులు వేయడం ఆయన స్ఫూర్తితో కూడా సాగిందని చెప్పుకోవచ్చు అని తెలియజేశారు. సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు జీఎం(పి పి) కే. సాయి బాబు, జీఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జీఎం(హెచ్ఆర్‌డి) టి.వెంకట రామి రెడ్డి, జీఎం(సిఎంసి) బి.శ్రీనివాస రావు, జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జీఎం(ఈఈ సెల్) ఏజే మురళీధర రావు, సెక్రెటరీ(సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జీఎం(ఈ ఎం) ఎస్.వి.రామ మూర్తి , జీఎం(ఆర్ డి) ఎం.కనకయ్య, ఏజిఎం(సివిల్) రామ కృష్ణ, డిజిఎం(సివిల్) జి.సూర్యనారాయణ, ఇతర జీఎం లు, వివిధ విభాగాల ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీఎమ్మెల్సీ రాములు నాయక్

కొత్తగూడెం, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తిలు కలిసి మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ రాములు నాయక్‌ను తమ సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా ఉండమని అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాములు నాయక్ తన సమ్మతిని తెలియజేసినట్లు నాయకులు తెలిపారు. ఇదే సందర్భంగా రాములు నాయక్ దృష్టికి సింగరేణిలో ఉన్న అనేక గిరిజన ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లగా వాటిని అతి త్వరలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి, సింగరేణి సిఎండి ఎన్ . బలరామ్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా రాబోయే కాలంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం బలోపేతానికి తన వంతు కృషి తప్పకుండా చేస్తానని సింగరేణి అన్ని ఏరియాలను సందర్శించి గిరిజన ఉద్యోగులకు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాములు నాయక్‌ను అసోసియేషన్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇకపై తమ సంఘం యొక్క గౌరవాధ్యక్షుడిగా రాములు నాయక్ వ్యవహరిస్తారని ఈ విషయాన్ని సింగరేణి యాజమాన్యంతో పాటు అధికారులు, ఉద్యోగులు అందరూ పరిగణనలోకి తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు గోళ్ల రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొర్రా రాంబాబు, భూపాలపల్లి ఏరియా లైసన్ ఆఫీసర్ కల్తీ రమేష్, అసోసియేషన్ సభ్యులు మోదిన్ నాయక్, ధరావత్ రమేష్, ఇస్లావత్ గౌతమ్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# 18న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:

కొత్తగూడెం ఆంధ్రలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరగనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేబీపీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కూటమి ప్రభుత్వ కపట నాటకాలను బహుజన సమాజం ఎండగట్టాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వైద్య విద్యార్థుల జీవితాలతో ఆటలాడటం సమంజసం కాదన్నారు. ఆంధ్రాలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్లు భవిష్యత్తులో ఎత్తివేసే కుట్రలో భాగంగా 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తుందని దీన్ని తిప్పి కొట్టాలని అందులో భాగంగా జేబీపీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ చేయనున్న మహాధర్నా కార్యక్రమానికి వందలాది మంది హాజరు కావాలని,కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం 6గంటలకు కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి భారీ వాహన శ్రేణితో ర్యాలీగా విజయవాడ ధర్నా చౌక్ వద్దకు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, బాబీ, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జిల్లాకు పతకాలు

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:

ఈ నెల 14వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అశ్మితా ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మా భద్రాద్రి కొత్తగూడెం ఆటగాళ్లు ఒక బంగారు పతకం, ఏడు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించడం జరిగింది.పతక విజేతలైన వై. అంజలి – 53 కేజీల విభాగం సబ్ జూనియర్ ,జూనియర్, సీనియర్ విభాగం లో మూడు కాంస్య పతకాలు జి. శ్రుతి – 58 కేజీల విభాగం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, విభాగంలో మూడు వెండి పతకాలు బి.బిందు ప్రియ – 77 కేజీల విభాగం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మూడు వెండి పతకాలు డి. సాహితి – 86 కేజీల విభాగం జూనియర్ విభాగంలో ఒక బంగారు పతకం సీనియర్ విభాగం లో ఒక వెండి పతకం సాధించారు. ఈ ఆటగాళ్లు అందరూ టీజీటీడబ్ల్యూ ఆర్‌జేసీ(జీ) సుదిమల్లలో చదువుతున్నారు. విజేతలను కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా,కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ బాబ్జి,భద్రాద్రి వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. చైతన్య, ట్రెజరర్ జి. విజయ్ కుమార్, కోచ్ లోహిత మరియు అసోసియేషన్ సభ్యులు అభినందించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బొగ్గు విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి..

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:



దేశానికి శక్తిని అందించడానికి తమ జీవితాలను అంకితం చేసిన కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలైన పెన్షన్ పెంపు, మెరుగైన వైద్య సదుపాయాల కొరకు" ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ " జాతీయ పిలుపు మేరకు సోమవారం కోల్‌కత్తాలో కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల బొగ్గు విశ్రాంత ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనకు సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ వంతు కర్తవ్యంగా .కొత్తగూడెం లోని సీఎంపీఎఫ్ కార్యాలయం ముందు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి ఫ్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు. 27 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.350 నిర్ణయించారు. ఎన్నో ఆందోళనలు,నిరసనల ఫలితంగా కనీస పెన్షన్ రూ.1000 అమలు పరుస్తున్నారు. ఈ పెన్షన్ విశ్రాంత ఉద్యోగుల ఆకలి తీర్చదని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం చట్ట ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సవరించాలని నిబంధన, పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూన్నారని, పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక అనుసరించి కరువు భత్యం(డి.ఏ) అనుసంధానం చేస్తూ పెన్షన్ పెంచాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ పెంచాలని,కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ,కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా,సింగరేణి,ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, బొగ్గు యాజమాన్య సంస్థల వార్షిక లాభాల నుంచి మూడు శాతం పెన్షన్ ఫండ్ కు కేటాయించాలని,ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం కొనసాగించాలని, హైదరాబాద్ లో త్వరగా సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి అందులో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా అపరిమిత వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాతంగి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, డి.శేషయ్య, వంగా వెంకట్, ఎస్సీ. రమణమూర్తి, క్రిస్టోఫర్, కె. నాగేశ్వర్ రావు, వి.రాజమోళి, మాటేటి గోపాల్, కోటేశ్వర్ రావు, గోపికృష్ణ, మండల రాజు, డి.నాగేశ్వర్ రావు, వీరస్వామి, సురేష్, శంకర్, ఎన్ఆర్కే రెడ్డి బంగారి రాజయ్య కె.బీరయ్య, లక్ష్మీనారాయణ, గీస కనకయ్య, పూర్ణ ప్రకాష్,కొట్టే మల్లయ్య, నర్సయ్య, ప్రతాప్ సింగ్ రామ రాజు, రఫిక్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణ పొందిన మహిళలకు రేపు రాత పరీక్ష

కొత్తగూడెం, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:



సింగరేణి సేవా సమితి ద్వారా 2024–25 సంవత్సరంలో వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 17 వ తేదీన కొత్తగూడెం సింగరేణి పాఠశాలలో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ మొదలగు వృత్తి శిక్షణలు పూర్తి చేసిన మహిళలు బుధవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగే పరీక్షల కు తప్పకుండా హాజరు కావాలని, పరీక్షకు వచ్చే మహిళలు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొనిరావాలని ఆయన కోరారు.

## త్రివేణి పాఠశాలలో ఇంజనీర్ల దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి స్కూల్లో ఇంజనీర్ల దినోత్సవంను 15 సెప్టెంబర్ 2025 న ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను భారతరత్న గ్రహీత, విశిష్ట ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆచరించారు. ఈ కార్యక్రమంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన దేశ నిర్మాణానికి చేసిన కృషి, ఇంజనీరింగ్ రంగంలో అందించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులు స్కిట్లు, ప్రసంగాలు చేసి ఇంజనీర్ల పాత్రను సమాజ నిర్మాణంలో మరియు ఆధునిక సాంకేతిక అభివృద్ధిలో వివరించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను స్ఫూర్తి నింపుతూ, ఆవిష్కరణ, కృషి, సమస్యల పరిష్కారం వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు సాంకేతిక ఆలోచనలను పెంపొందిచేందుకు పోస్టర్ మేకింగ్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ తన సందేశంలో ఇంజినీర్లు దేశ అభివృద్ధికి



వెన్నెముక అని, విద్యార్థులు చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథం మరియు సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. త్రివేణి స్కూల్లో జరిగిన ఈ వేడుక భారతదేశ మహానీయ ఇంజినీరికి నివాళులర్పించడమే కాకుండా విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలపై ప్రేరణ నింపింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజి పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:**

మండలంలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు కోటిన్నర రూపాయలు నిధులతో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు గాను మంగళవారం ఉదయం 9 గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ తెలిపారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగే ప్రాంతాలను పరిశీలించి ఆయన పరిశీలించారు. శ్రీనగర్ కాలనీలోని మొదటి రెండవ వీధిలోని రోడ్డు డ్రైనేజీలు శంకుస్థాపన ప్రారంభోత్సవంతో పాటు శ్రీనగర్ మూడవ వీధిలో భగీరథ పైప్లైన్ శంకుస్థాపన ఇందిరానగర్ కాలనీలోని ప్రధాన డ్రైన్ శంకుస్థాపన. శ్రీనగర్ కాలనీలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారి సిసి రోడ్డు శంకుస్థాపన రేషన్



షాపు రోడ్డులోని సీసీ రోడ్డుకు శంకుస్థాపన సాయి నగర్ బోర్ పైప్లైన్ శంకుస్థాపన బతుకమ్మ ఘాట్ శంకుస్థాపన కార్యక్రమాలకు ప్రజలు మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల్పురి ప్రసాద్ మాజీ వార్డు సభ్యులు తేలిక పుల్లయ్య , ధరావత్ నాగేశ్వరరావు పంచాయతీ సెక్రటరీ వంశి కృష్ణ పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి, వారికి సహాయం చేయండి...

**- రైతులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన కాంపెల్లి కనకేష్ పటేల్.**



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:**



పాల్వంచలోని సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే వచ్చి రాత్రి వరకు నీళ్లు లేక, తిండి లేక క్యూ లైన్ లో నిలబడి ఇబ్బంది పడటం చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు ఆరుగాలం కష్టపడి దాన్యం పండిస్తేనే మన నోట్లోకి ఐదు వేళ్ళు వెళతాయి. రైతు వ్యవసాయం చేయడం ఆపేస్తే మనం ఆకలి కేకలతో అలమటిస్తాం ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఎవరికి చేతనైనంతవరకు వారు రైతులకు సహాయం చేయాలని ఇది నేను సమాజానికి చెప్పడమే కాకుండా ఆచరించి చూపించాలనే ఉద్దేశంతో గత 45 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సొసైటీ కార్యాలయాల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే బయలుదేరి వచ్చి నీళ్ళు లేక, తిండి లేక రాత్రి వరకు క్యూ లైన్ లో వేచి ఉండి, అరిగోశ పడుతూ కష్టాలు పడటాన్ని చూసి చలించిపోయి ఈ పాల్వంచ మండల రైతుల కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నాకు చాతనైనంతలో ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని చూసే కేసీఆర్, కేటీఆర్ గార్ల ఆశయాలకు అనుగుణంగా, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు హరీష్ రావు, వద్దిరాజు రవిచంద్ర గార్ల ఇండ్ల దగ్గరికి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆకలికి అలమటించకూడదని వారు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయాన్ని ప్రత్యక్షంగా చూసి నేను ఇక్కడ రైతుల కోసం ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నేను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఇంకొందరు దాతలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కష్టాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు కరువయ్యాని, ముఖ్యంగా రైతుల యూరియా కష్టాలను చూస్తుంటే 2004 నుండి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కాలంలో రైతులు ఎరువుల కోసం క్యూ లైన్ లో చెప్పులు పెట్టి రోజుల తరబడి తిండి, తిప్పలు, నిద్రాహారాలు మాని పోలీసుల లాఠీ చార్జీల రుచి చూసి జైల్లకు కూడా వెళ్లడం జరిగిందని, 2014 నుండి 2023 వరకు కేసీఆర్ పాలనలో రైతుల కష్టాలను గుర్తించిన ఆయన మన రాష్ట్రానికి కావాల్సినంత యూరియాని తెప్పించి తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్యూలైన్లు లేకుండా అడిగినంత ఎరువులను అందించారు. 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ అప్పుడే చెప్పారు మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలు పడాల్సి వస్తుందని, ఆయన చెప్పినది అక్షర సత్యం అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 21 నెలల కాలంలోనే ప్రజలను ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నదో ప్రత్యక్షంగా చూస్తున్నారని, గత 45 రోజులుగా రైతులు యూరియా కోసం సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు తన ముఖ్యమంత్రి పదవిని మహేష్ కుమార్ గౌడ్ లేదా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్కడ లాక్కుంటారోననే భయంతో తన సీఎం కుర్చీని కాపాడుకోవడానికి, తను సీఎం పదవిలో ఎంతకాలం ఉంటాడో తెలియదు కాబట్టి దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే చందంగా తన సోదరులను పెట్టుకొని ఆర్.ఆర్ టాక్స్ లు వసూల్ చేసుకోని లక్షల కోట్లు సంపాదించుకోవడానికి ప్రాధాన్యమిస్తున్నారని, ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లి దండాలు పెట్టిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని, మళ్ళీ ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారా అని, రైతుల కష్టాలు పడుతుంటే వారిని పట్టించుకోరా అని తక్షణమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని, యూరియా అందించడం చేతకాకపోతే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, అడపా సత్యనారాయణ, తోట లోహిత్ సాయి, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గోవాడ గుణ చరిత్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, బర్ల క్రాంతి, కొమ్మాలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**ఆళ్లపల్లి 15 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని విద్యలో ఉత్తీర్ణత ఎలా సాధిస్తారో ఆటలలో కూడా విద్యార్థులు అలా సాధించాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య వార్డెన్ రవీందర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు ఆటపాటలలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని విద్యార్థులు చిన్నతనంతోనే చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపితే మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించవచ్చుని పట్టుదల ఉంటే సాధించినదేమీ లేదని ఆటపాటలలో గెలుపు ఓటములు పట్టించుకోకుండా విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. క్రీడలలో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని అన్నారు. మన పాఠశాలలలో భీమరాజు 3వ తరగతి నుండే విద్యను అభ్యసిస్తూ క్రీడలలో ముందంజ ఉండేవాడని 9వ తరగతి చదువుతున్న గణేష్ విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి చూపడంతో ఈ ఇద్దరు విద్యార్థులు కబడ్డీ ఆటలలోమొదటి జోన్లో గెలుపొంది కబడ్డీ పోటీలలో జిల్లా స్థాయిలోనూ15వ తారీకు విజయం సాధించగా రాష్ట్ర స్థాయిలోనూ ఎంపికయ్యారని వారన్నారు.

## ఇందిరమ్మ పేరుతో కాంగ్రెస్ ఘరానా మోసం

**- అర్హులైన వారికి పట్టాలు ఇచ్చి మోసం చేశారు**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**చుంచుపల్లి, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పెనుబల్లి గ్రామపంచాయతీ సందర్శన సందర్భంగా అక్కడి ప్రజల సమస్యలను గడపగడప తిరిగి స్వయంగా తెలుసుకున్నారు. ప్రధానంగా ఇంద్రమ్మ ఇళ్లకు అర్హులైన అనేక కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు మాత్రమే ఇచ్చి మోసం చేసిన విషయాన్ని ఆయన ఎత్తిచూపారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, పెనుబల్లి గ్రామంలో పూరి గుడిసెలో డేరాలతో కష్టాలు పడుతున్న పేదలకు ఇచ్చిన పట్టాలు కేవలం పేరుకే తప్ప, వాస్తవంలో ఏ ఉపయోగమూ లేకుండా అయిపోయింది అప్పడ తుంగలో తొక్కడానికి మాత్రమే పనికొచ్చేలా” ఉన్నాయని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి, నిర్మాణం జరిగేలా చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత. లేకపోతే బీజేపీ ఎంతటికైనా ప్రజల కోసం పోరాటానికి సిద్ధమవుతుంది” అని స్పష్టం చేశారు. ఇందులో పాల్గొన్నవారు కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేందర్ బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు బడే రమేష్, చుంచుపల్లి మండల మహిళ అధ్యక్షురాలు జిల్లా స్వప్న, చుంచుపల్లి మండల మహిళ ఉపాధ్యక్షురాలు భూలక్ష్మీ, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర సతీష్ కుమార్, రతన్ లాల్ పాసి, మండల సెక్రెటరీ గంటా శ్రీను, చుంచుపల్లి మండల యువమోర్చా అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ కోల హరీష్, పెనుబల్లి గ్రామస్తులు వెంకటేశ్వర్లు, గోపాల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# 23 నుండి 30 వరకు తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు..

## - సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఐఆర్సిటిసి రైల్వే అధికారులు

**మధిర సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**

తీర్థ యాత్రలకు వెళ్ళే భక్తులు ప్రయాణికుల కోసం దివ్య దర్శన్ పేరుతో ఐ ఆర్ సి టి సి ద్వారా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ ఆర్ సి టి సి సహాయ మేనేజర్ పివి వెంకటేష్ తెలిపారు. సోమవారం మధిర రైల్వే స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం సెప్టెంబర్ 23 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను మరియు సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు దేశీయ ఎయిర్ ప్యాకేజీలను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. యాత్రలకు సంబందించిన వివరాలువెల్లడించారు.

ప్యాకేజీ 1: దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (ఎస్‌సీజెబీజీ4టీ) (తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేండ్రం, తిరుచ్చి, తంజావూరు) ఈ యాత్ర సెప్టెంబర్ 23 తేదీన ప్రారంభమై 305 తేదీ వరకు (7రాత్రులు/8రోజులు) ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణను) టికెట్టు ధర 14100, 3 ఏసీ ధర రూ.22500, 2 ఏసీ రూ.29500 గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ,



తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుందనీ తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీలో రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యహ్నం మరియు రాత్రి భోజనం, వాటర్ బాటిల్) టూర్ ఎస్కార్ట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 639 మంది ప్రయాణికులు ఉంటారన్నారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సౌకార్యలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ ప్రయాణ బీమా అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030726, 9281030750 లకు సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరణలకు ఆన్‌లైన్ వెబ్ సైట్‌ని సంప్రధించాలని తెలిపారు. అలాగే దేశీయ ఎయిర్ ప్యాకేజీలు నిర్వహిస్తున్నామని త్వరలోనే అంతర్జాతీయ స్థాయిలో ఏ టూర్ ప్యాకేజీలను నడపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐఆర్‌సిటిసి అధికారులు ప్రశాంత్ మహేందర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిగొండలో ఎమ్మార్వో, ఎండిఓ కార్యాలయాల ముట్టడి

**ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 15 :**

ముదిగొండ మండల కేంద్రంలో ఈరోజు ఎమ్మార్వో మరియు ఎండిఓ కార్యాలయాలను మాదిగ పోరాట సమితి గౌరవనీయులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు టూరు గడ్డి అంజయ్య, మాదిగ వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్, మాదిగ పోరా సమితి రాష్ట్ర నాయకులు పాలకుర్తి సీతారాములు పాల్గొన్నారు. ముదిగొండ మండలంలోని అనేక గ్రామాల నుండి వికలాంగులు, మహిళలు, ఒంటరి మహిళలు, చేనేత మరియు గీత కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముదిగొండ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుంజులూరి రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ పోరాట సమితి అధ్యక్షులు ఎస్కే సైదా పాషా, విహెచ్పిఎస్ మహిళ మండల అధ్యక్షురాలు తుడుం రమాదేవి, ఉపాధ్యక్షురాలు వెంకటరమణ, బొందల ఉపేందర్, మల్లారపు రామారావు, పంతులు రాములు, వేర్పుల వెంకయ్య, మంగమ్మ, కట్టకూరి, వాళ్ళాల వెంకటేష్, రాంప్రసాద్ తదితరులు



పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ ఎల్ భద్రం, ఎంఎస్పి మండల అధ్యక్షులు పరిశాల నాగేశ్వరరావు, గోపాలరావు మాదిగ, కోలికపొంగు వెంకటరావు మాదిగ, మునిష్ మాదిగ, ఆర్‌కే మాదిగ ప్రధాన పాత్ర పోషించారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు నేరుసుల వీరబాబు కూడా హాజరయ్యారు. ముట్టడికి సంఘీభావం తెలుపుతూ టిఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్యనాయకులు సామినేని హరిప్రసాద్, బంక మల్లయ్య తదితరులు విచ్చేశారు. ముదిగొండ మండలంలో వందలాది మంది వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు పాల్గొని ముట్టడిని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఇచ్చిన ప్రతి పిలుపులోనూ ముందంజలో ఉండాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

# వృద్ధులు వికలాంగులకు వికలాంగులకు పెన్షన్ పెంచాలి

## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా తాసిల్దార్‌కు వినతిపత్రం

**మధిర సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ఇస్తున్న పింఛన్ను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిజెపి నాయకులు సంఘీభావం ప్రకటించారు. తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతిపత్రం అందజేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ, అధికారం వచ్చిన వెంటనే వృద్ధులు వితంతువులు వికలాంగులు కు ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్ను పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న నేటి వరకు వీటి ఊసే ఎత్తకపోవడం ప్రభుత్వానికి పేద వర్గాల



పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వానికి వృద్ధులు వితంతులు వికలాంగుల తరఫున పోరాటంతో తమ విన్నపాన్ని మరో మారు తెలియజేస్తున్నామని ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాశపు ఏనుక కనకపుడి శ్రీనివాస్ రాయబారపు దాసు కూరపాటి సురేష్ మేకల రాజా వేల్పుల పవన్ కళ్యాణ్ దోర్నాల ఆంజనేయులు మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లె పొగుడు పల్లె పోగు స్వామి తేల్లూరి రాజరత్నం, గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత, ఏసుబాబు తదితరులు పాల్గొనగా, బిజెపి జిల్లా, నియోజకవర్గ మండల స్థాయి నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు చిలివేరులు సాంబశివరావు కొంచెం కృష్ణారావు పాపట్ల రమేష్ శివరాజు సుమంత్ మరసకట్ల స్వర్ణాకర్ పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు.

# విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

## - సిపిఐ జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు

**మధిర సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధి మడుపల్లిలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు ఊట్ల సాంబయ్య, యల్లమది వెంకయ్య స్మారక స్థూపాల వద్ద జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బెజవాడ రవిబాబు, ఊట్ల కొండలరావు మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసే ప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంటి సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా, కార్మిక హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, పంగ శేషగిరిరావు, జల్లా బ్రహ్మం, తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, నరసింహారావు, ఊట్ల రామకృష్ణ, పున్నవెల్లి అప్పారావు, యల్లమద్ది రాములు, కొండూరి నాగేశ్వరరావు, గోపి మడుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# దెబ్బతిన్న పెసర పంటకు నష్టపరిహారం ఇవ్వాలి

## - తెలంగాణ రైతు సంఘం అఖిలపక్ష నాయకులు

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పెసర పంటకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం అఖిలపక్ష నాయకులు దొండపాటి నాగేశ్వరరావు. కొంగర భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి పలు సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 400 ఎకరాల పెసర సాగు అధిక వర్షాలకు నష్టం వాటిల్లిందని, సాగు భూముల్లో రోజుల తరబడి నీరు నిలిచి పంట కుళ్లిపోయిందని అన్నారు. నష్టం అంచనాను తక్షణమే వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వం నుంచీ నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి , క్వింటా పెసరను రూ 8500 మద్దతు ధర కల్పించాలని కోరారు. దళారులు రూ 3000 నుంచి రూ 3500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులకు నష్టం వాటిల్తోందన్నారు. గతంలో వ్యవసాయ అధికారులు పంట నష్టపరిహారం విషయంలో వ్యవహరించిన వ్యవహార శైలి దుర్మార్గమని, మరల అటువంటి పునరావృతం కాకుండా చూడాలని ప్రజావాణి అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే సాయుధ పోరాటం

## - సిపిఐ మండల కార్యదర్శి యంగల



**బోనకల్, ప్రభాతవార్త:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని అల్లపాడు గ్రామంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బుంగ వీరయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. సాయుధ పోరాటంతోనే రాచరికం, నిజాం పాలన అంతమైందని, హైదరాబాద్ సంస్థానం విలీనం కాక తప్పలేదని అన్నారు. ఈ పోరాట కాలంలో కమ్యూనిస్టులు పేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచారన్నారు. 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు సాపించబడ్డాయని, భూమి సమస్య జాతీయ స్థాయిలో ఎజెండా మీదకు వచ్చిందని అన్నారు. నెహ్రూ ప్రభుత్వం రక్షిత కౌలుదారి చట్టం చేసిందని, భూసంస్కరణలు తామే అమలు జరుపుతామని ప్రకటించేలా సాయుధ పోరాటం నడిచిందని అన్నారు. ఫలితంగా పోరాట ప్రభావంతోనే అనేక సంస్థానాలు భారతదేశంలో స్వచ్ఛంధంగా విలీనానికి అంగీకరించాయని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ముగింపు సభను ఈ నెల 16 న బ్రాహ్మణపల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ ముగింపు సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి..

**- డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి**

**- నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:





ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని,డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలనినెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో




మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతిపై ఢిల్లీలో ఉపాధ్యాయుల ప్రదర్శన

**- సీసీఆర్టీ శిక్షణలో ఆకట్టుకున్న దుమ్ముగూడెం ఉపాధ్యాయుని ప్రదర్శన**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



జాతీయ స్థాయిలో సీసీఆర్టీ ఉపాధ్యాయుల శిక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడు దుమ్ముగూడెం మండలం సింగావరం గ్రామపంచాయతీ పరిధిలో పెద్దపాడు ఎంపీపీఎస్ ఎస్జీటీ ఉపాధ్యాయుడు మల్ల మోహన్ కుమార్ బృందం ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఇటీవల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సీసీఆర్టీ న్యూఢిల్లీలో శిక్షణ కొరకు పలువురు ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎంపిక చేసింది. అందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మల్ల మోహన్ కుమార్ ఏకైక ఉపాధ్యాయుడు ఎంపికయ్యాడు. ఈనెల 10వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఢిల్లీలో ఎంపికైన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి శిక్షకు వెల్లిన ఉపాధ్యాయులు ఢిల్లీలో ఒక ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర గొప్పతనం, కళలు, విద్య, ఆహార విధానం, సరిహద్దులు తదితర అంశాలపై ప్రజంటేషన్ చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ సంస్కృతులు, సంప్రాదాయాలు అద్దం పట్టేలే సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పోతురాజు, కొమరం భీం, భద్రాచల పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానం, పోకల దమ్మక్క, రామదాసు చరిత్ర గురించి ప్రదర్శించారు. ఇందులో భాగంగా జిల్లా నుండి ఎంపికైన మోహన్ కుమార్ హనుమంతుని వేషధారణతో ప్రదర్శన ఇవ్వగా ఢిల్లీలో శిక్షణ తీసుకుంటున్న దేశం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులతో పాటు అధికారులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం జ్ఞాప్తికి వచ్చేలా ప్రదర్శన సాగింది. తెలంగాణలో అత్యంత వైభవంగా నిర్వహించే భోనాల పండుగ, బతుకమ్మ పండుగలపై తెలంగాణ ఉపాధ్యాయులు ప్రదర్శించిన ప్రదర్శన చూపరులను ఆకట్టుకునే విధంగా సాగింది.






# "బ్యూటిఫూల్ లైఫ్ ఫౌండేషన్"గా నమకరణ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:






గతంలో బ్యూటిఫూల్ లైఫ్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ పేరుతో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన ఆ స్వచ్ఛంధ సంస్థ పేరును బ్యూటిఫూల్ లైఫ్ ఫౌండేషన్ పేరుతో సవరణ చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్ష, ఉపాధ్యక్షులు శామల రవివర్మ, కనితి రాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యూటిఫూల్ లైఫ్ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వరికి తమవంతు సహాయ సహకారాలు అందించామని, వైద్యం చేయించుకోలేని నిరుపేద అభాగ్యులను ఆదుకున్నామని, ఎన్నో సేవ కార్యక్రమాలు చేసిన తమ సంస్థకు అన్ని విధల సహాయ సహకారాలు అందించిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మాదిరిగానే బ్యూటిఫూల్ లైఫ్ ఫౌండేషన్ కూడా దతలు సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న తనం నుండే సేవ భావం కలిగి ఉండాలని, తల్లిదండ్రుల ప్రోత్సహంతో ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నామని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఘనంగా రత్నప్పకుంభార్ జన్మదిన వేడుకలు

**- బిసిల ఆణిముత్యం రత్నప్ప కుంభార్: నేదునూరి**



సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యునిగా విశేష ప్రతిభ కనబరిచిన న్యాయ నిపుణులు రాజ్యాంగ తుది ప్రతిపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తో కలిసి సంతకం చేసిన ఏకైక బీసీ కుమ్మర కులానికి చెందిన రత్నప్ప కుంభార్ కావడం కుమ్మర్లకు గర్వకారణం అని కుమ్మర కుల ఔన్నత్యాన్ని ప్రతిభ పాటవాలను దేశ చరిత్రలో నిపడడం అభినందయమని తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర అధ్యక్షులు రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు. తెలంగాణ కుమ్మర సంఘం880/2014 రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్లో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్రశాఖఆధ్వర్యంలో సోమవారం స్వతంత్ర సమరయోధులు మాజీ మంత్రి దేశభక్త రత్నప్ప కుంభార్ 116 వ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు.జయంతి వేడుకలకు నేదునూరి కనకయ్య అధ్యక్షత వహించగా తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కుమ్మర ఆత్మ గౌరవ భవన్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొల్లూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ రత్నప్ప కుంభార్ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు వారు చేసిన విశేషమైన సామాజిక సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1985 లో పద్మశ్రీ అవార్డు ఇవ్వడం కుమ్మర సమాజానికి బీసీ సమాజానికి అరుదైన గౌరవం అని స్వాతంత్ర్య ఉద్యమం పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని బట్టి దేశభక్త రత్నప్ప కుంభార్ అని పిలిచే వారని వారు చేసిన సేవలను కొల్లూరి అనిల్ కుమార్ కొనియాడారు. తెలంగాణ కుమ్మర సంఘం లీగల్ అడ్వైసర్ హైకోర్టు సీనియర్ న్యాయవాది మలికంటి వెంకన్న మాట్లాడుతూ రత్నప్ప కుంభార్ గొప్ప న్యాయవేత్త రాజకీయవేత్త గా సామాజంలోగణనీయమైన సేవలు అందించారని శాసన సభ్యుడిగా మహారాష్ట్ర ప్రభుత్వంలో ఆహార పౌర సరఫరా శాఖ మంత్రిగా పనిచేశారని అన్నారు.సమావేశము రత్నప్పకుంభార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని తీర్మానించింది. ఈ సమావేశములో తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు. ఉపాధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారి వివిధ విభాగాల అధ్యక్షులు మలికంటి సిద్దయ్య కే శంకర్ ధరినిధర్ నాంపల్లి శంకర్ నమిలకొండ ప్రభాకర్ రాష్ట్ర అడ్వైసర్ తీగుళ్ల యాదగిరి డాక్టర్ వాసరవేణి పరశురామ్ ఎం కుమార్ మల్కాజిగిరి కుమార్ వెంకటేష్ రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడు కే కృష్ణ తదితరులు హాజరైనారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త: కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర్ శ్రీ కాశ్మీర మహాశివాలయం చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్ నానమ్మ మాడిశెట్టి సీతమ్మ (100) మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మాడిశెట్టి సీతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో జాబి శెట్టి శ్రీనివాసరావు, పెద్దబోయిన మల్లేశ్వరరావు పురం వెంకటేశ్వరరావు తదితరులున్నారు. మాడిశెట్టి సీతమ్మ కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

# నేషనల్ సైన్స్ సెమినార్‌కి సెలెక్ట్ అయిన త్రివేణి విద్యార్థి

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ 2025 లో త్రివేణి విద్యార్థి కే.వనిషారెడ్డి డిస్ట్రిక్ట్ సాయి లో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది. ఖమ్మం పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం పొందిన వనిషారెడ్డిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ మండల్ విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ , ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జీవశాస్త్ర జిల్లా రిసోర్స్ పర్సన్ టి మాధవరావు హాజరైన ఉపాధ్యాయులు మొదలగువారు అభినందించారు త్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు చదువులోనే కాక జిల్లా, రాష్ట్ర ,జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో సైన్స్ కి సంబంధించిన కాంపిటీషన్స్ లో ప్రతిభ చాటుతున్నారని తెలియజేశారు.



ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు , సి ఆర్ ఓ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భారత నిర్మాణానికి ఇంజనీర్లే ఆధారం

**- ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు**

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సెప్టెంబర్ 15న ఇంజనీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రత్న, విఖ్యాత ఇంజనీరు మొక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారు. మహానీయుడు మొక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకం కావాలని, ఆయన చూపిన క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం, నిబద్ధత ప్రతి ఇంజనీరుకు ఆదర్శం కావాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ అనేది కేవలం చదువు మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే శక్తి, మహానీయుడు విశ్వేశ్వరయ్య గారు చూపిన దారిలో నడుస్తూ, ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలతో, సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి సేవ చేయాలని కోరారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతలను కూడా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

**- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన**

**- భారీగా హాజరైన విలేకరులు**

**- మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు**

**ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**

జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**- ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..**

టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో... టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

**- నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన**

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్, టీవీస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్, మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ, సత్యనారాయణ,రోజా, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు,వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# 17న మెగా రక్తదాన శిబిరం..

**- మోడీ జన్మదినం, విమోచన దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం..**

**- సేవాభావంతో ప్రజలు ముందుకు రావాలి...**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో ఈనెల 17వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం ప్రకటించారు. ఖమ్మం నగరంలోని టీఎస్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుందని తెలిపారు. సేవా భావంతో రక్తదానం చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కాపాడబడతాయని, ప్రతి పౌరుడు ఒక ప్రాణరక్షకుడిగా నిలుస్తారని అన్నారు. మోడీ జన్మదినాన్ని గుర్తించేందుకు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఖమ్మంలో రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన వివరించారు. అదేవిధంగా తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదినం ఒకే రోజు రావడం చారిత్రక ప్రత్యేకత. ఈ సందర్భాన్ని గుర్తించేందుకు పార్టీ తరఫున శ్రేయోభిలాషులు, యువత, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ప్రజలందరూ ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ లకావత్

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు 8వ డివిజన్, వై ఎస్ ఆర్ నగర్ లో మూసి నవ్య అనే లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. సకాలంలో ఇల్లు నిర్మాణం పనులు చేబడితే విడతలవారీగా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ అవుతాయని అన్నారు. ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి పేద వాడి సొంతింటి కల అని, అర్హులు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు వస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇది నిరంతరం ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌తో నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**




స్థానిక ప్రజల సమస్యలు పరిష్కరించే నేపథ్యంలో మండల కేంద్రం పినపాక తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ గోపాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల అధికారులు హాజరై ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, జానంపేట ప్రభుత్వ వైద్యురాలు శృతి, పశు వైద్య శాఖ ఇ బయ్యారం వైద్యురాలు ఉజ్వల, మండల కేంద్రం పినపాక ప్రాథమిక వైద్యశాల వైద్య సిబ్బంది. మిషన్ కాకతీయ మిషన్ భగీరథ శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీవో స్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక మండల ప్రజలు తమ తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారికి అర్జీ రూపంలో అందించాలని సూచించారు. మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పలు శాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నట్లయితే స్థానిక ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని, అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# వాస్తవ లాభాలను ప్రకటించాలి

**- మణుగూరు ఏరియాకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది**

**- ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :**



సింగరేణి కాలరీస్ సంస్థ వాస్తవలాభాలు ప్రకటించి కార్మికులకు 35శాతం వాటా ప్రకటించాలని, స్ట్రక్చర్ సమావేశంలో డిమాండ్ చేసినట్లుగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య తెలిపారు. ఆయన సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియాలోని పీకేఓసీ-2లో జరిగిన ఫిట్‌మీటింగ్ అనంతరం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. సింగరేణి యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లను అమలుచేయకపోవడం వల్లనే కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యాజమాన్యం, ప్రభుత్వం కార్మికులపట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాన్ని నిరశిస్తూ ఆదివారం జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని యూనియన్ బహిష్కరించిందన్నారు. సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలుచేయాలని, మెడికల్‌బోర్డ్ విషయంలో గతంలో మాదిరిగానే బోర్డు నిర్వహించాలన్న డిమాండ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై రెండుసార్లు డైరెక్టర్(పా)తో, మరోసారి సీఅండ్‌ఎండీ స్థాయిలో నిర్వహించిన సమావేశాల్లో అంగీకరించిన అంశాలను సర్క్యూలర్ ఇవ్వకుండానే కాలయాపన చేస్తున్నారని మిర్యాల రంగయ్య ఆరోపించారు. సొంత ఇంటి పథకంపై ఏర్పాటుచేసిన కమిటీ ఇప్పటివరకు ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం వల్ల కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఇన్‌కంటాక్స్ విషయంలో కోలిండియా మాదిరి విధానాలు అమలుచేయాలని చేస్తున్న డిమాండ్ పెండింగ్‌లో ఉందన్నారు. ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్లలో ఒప్పుకున్న రీతిలో సర్క్యూలర్లు జారీచేయడంలేదన్నారు. అన్ని కాడర్ స్కీంలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మారుపేరుతో ఉన్న ఉద్యోగుల పిల్లలకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాలు చెల్లించాలని రంగయ్య కోరారు. కొత్తప్రాజెక్టులు ప్రైవేటువారికి కట్టబెట్టాలని ప్రభుత్వం, యాజమాన్యం కుట్ర చేస్తున్నాయన్నారు. కొత్త బావుల కోసం సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు. మణుగూరు ఏరియాలో అపారమైన బొగ్గు నిల్వలున్నాయని, ఏరియాకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని పేర్కొన్న రంగయ్య ఈ అంశంపై చైర్మన్ సందేశం సత్యదూరంగా ఉందన్నారు. పీకేఓసీ-2 డీప్‌సైడ్ పర్మిషన్ కోసం ప్రయత్నం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మణుగూరు ఏరియా భవిష్యత్‌తో ముడిపడి ఉన్న ఈ అంశంపై యాజమాన్యం, ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్న రంగయ్య సానుకూల స్పందన రాకపోతే కార్మికులను ఐక్యం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సింగరేణి కంపెనీని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్, వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచి సెక్రెటరీ మేకల ఈశ్వర్‌రావు, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, బి.సురేందర్‌రావు, ఫిట్‌సెక్రెటరీలు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రతిఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మణుగూరు మున్సిపాలిటీలో రూ.4.90కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :**





అన్నిరకాల అభివృద్ధే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలటీలో రూ.4.90కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనవారు త్వరగా పూర్తిచేసుకోవాలన్నారు. ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తానని ఎవరూ అధైర్యపడవద్దన్నారు. గత పాలకుల పాలనలో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడిందని, ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తున్న పనులను చూడలేక, ఏంచేయాలో అర్థంకాక కొంతమంది తప్పుడు ప్రకటనలు చేస్తున్నారన్నారు. మణుగూరు మున్సిపాలటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెడతానన్నారు. ఈ రూ.4.90కోట్ల వ్యయంతో మున్సిపాలిటీలోని నాయుడుకుంట అభివృద్ధితో పాటు ప్రత్యేక బండ్, సెంట్రల్ లైటింగ్, సీసీరోడ్లు ఏర్పాటుచేయనున్నట్లు నాయుడుకుంటను అందంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాదరావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, సౌజన్య, తరుణ్‌రెడ్డి, రహీంపాష, మణుగూరు పట్టణ, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- ఆశ్రమ హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్ నందు గల ఆశ్రమ హైస్కూల్, హాస్టల్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు, వార్డెన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :**



మండలంలోని మల్లెల మడుగు గ్రామ పంచాయతీ లోని ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. 2024 2025 విద్యా సంవత్సర ముగింపు సందర్భంగా విద్యార్థులకు ప్రకృతి, మానవాళి కి మనుగడ అయిన చెట్ల కు సంబంధించి విత్తనాలను వేసవి సెలవుల్లో సేకరించమని ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విద్యార్థులు 350 రకాల చెట్లకు సంబంధించి విత్తనాలను సేకరించారు. జిల్లా కలెక్టర్ వీటిని సందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విత్తనాలు సేకరించడంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచినందుకు గాను ప్రోత్సాహకాలు కూడా అందిస్తామని తెలిపారు. తరగతి గదిలో పాఠాలతో పాటు ప్రకృతి పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలోని కనీస వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే మిడ్ డే మీల్స్ గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపిఓ ముత్యాలరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ పిఎస్, విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ముట్టడి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి తహసిల్దార్ ఎ మణిధర్ కు వినతిపత్రం అందజేశారు. తొలుత మండల కేంద్రంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడినుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఇచ్చే పెన్షన్ ను 6000 రూపాయలకు పెంచాలని, ప్రతి దివ్యాంగుడికి రేషన్ కార్డు, హెల్త్ కార్డు, 35 కేజీ ల బియ్యాన్ని ఇవ్వాలని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా ఇంటి స్థలంతో పాటు 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు ఇతర సంక్షేమ పథకాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని, అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని దివ్యాంగులకు కూడా వర్తింప చేసి స్వయం ఉపాధి కొరకు 12 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు, యిసంపల్లి కృష్ణ మాదిగ, నాయకులు శెట్టిపల్లి భాస్కర్ మాదిగ. మిరియాల బాలకృష్ణ మాదిగ. శెట్టిపల్లి శేఖర్, కంచర్ల రవి మాదిగ, విహెచ్ పిఎస్ మండల నాయకులు జక్కుల లింగస్వామి యాదవ్, చింత వెంకటేశ్వర్లు, సోంది ప్రసాదు, కంచుగట్ల వెంకన్న, షేక్ హుస్సేన్, సోంది కుమారి, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ ముందు అంగన్వాడీల ఆందోళన..

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**




అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ, సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ మాట్లాడారు. ప్రీ ప్రైమరీలను అంగన్వాడి సెంటర్ ద్వారానే నిర్వహించాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్ల 5జి సెల్ ఫోన్లకు సరిపడా డేటా అందించాలని, 18,000 వేతనం చెల్లించాలని కోరారు. నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని, అధికారుల ఒత్తిడి, వేధింపులను ఆపాలని వారి డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో మరిన్ని ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణ, దేవేంద్ర, ఫాతిమా, రాంబాయి, కుమారి, ఆలేటి సంధ్య, దీప్తి, పద్మ, పార్వతి తదితరులు ఉన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షునిగా ఎల్లయ్య..

**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్( ఐ ఎన్ టి యు సి) అధ్యక్షునిగా పట్టణానికి చెందిన శివరాత్రి ఎల్లయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సభ్యులకు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తిలకు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా వేమూరి రామన్న, ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకటనారాయణ, బెల్లంకొండ రవి, ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల శ్రీను, సహాయ కార్యదర్శులుగా తురక శ్రీను, తాళ్లపల్లి సదానందం, అహ్మద్, ప్రచార కార్యదర్శులుగా తుంగపల్లి మహేష్, రక్షణ కుమార్, కోశాధికారిగా కొక్కు వెంకటస్వామి తోపాటు మరో 9 మందిని కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## డ్రైనేజీ నిర్మించాలని ఎంపీడీవో తాళ్లూరి రవికి వినతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :**



మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీ వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబాల ప్రజలు గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ ఎంపీడీవో తాళ్లూరి రవికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 25 ఆదివాసీ కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లల్లోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లోని వరద సైతం ఇళ్ల చుట్టూ చేరి నిల్వ ఉండటంతో అనారోగ్యం పాలవుతున్నామని వివరించారు. గ్రామంలో పరిస్థితిని పరిశీలించి తక్షణమే డ్రైనేజీ నిర్మించాలని ఎంపీడీవోను గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, రంజిత్, నరేష్, సుజాత, వసంత, రమాదేవి, నరేందర్, సాయికుమార్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## చేయూత పెన్షన్లను ప్రభుత్వం వెంటనే పెంచాలి

### - తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఎమ్మార్పీఎస్ వినతి పత్రం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15 :**



చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు దిబ్బెందుల సాయికుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు చెంగల గురునాథం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులు, వితంతువులు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ లు పెంచుతామని నాయకులు హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలను అమలు చేయకుండా అభాగ్యులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్నికల హామీల్లో భాగంగా పెన్షన్లను వెంటనే పెంచాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివకృష్ణ పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు పర్యటన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 15:**



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సోమవారం మండలంలో పర్యటించారు. పార్టీ మండల సమావేశంలో ఆయన ముందుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు బిజెపి కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చినారు. అనంతరం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు తండ్రి గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. అనంతరం పాపకొల్లు మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం పుల్లుడుతండా గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, మండల అధ్యక్షుడు భూక్యా రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, నున్న రమేష్, సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, గుగ్గులోతు రాంబాబు, బాలకిషన్, సిరిపురపు గోపాలరావు, బయ్యవరపు వెంకటేశ్వర్లు, పురేటి వెంకటేశ్వర్లు, స్వామి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు .

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే వేడుకలు



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని జీయర్ మఠంలో లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు కమల రాజశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పాల్గొని ప్రసంగించారు. దేశ అభివృద్ధి పరంలో ముందుకు సాగుతుంది అంటే అందుకు కారణం ఇంజనీర్ల నైపుణ్యమే కారణమని అన్నారు. ప్రతి ఇంజనీరు తన నైపుణ్యం ద్వారా దేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈ ఈ సయ్యద్ అహ్మద్ ద్ జానీ, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ ఇంజనీర్ వి హరీష్ కుమార్, డిప్యూటీ ఈ ఈ శశి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏడిఈ టి వేణు లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు లైన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ సభ్యులు కురిచేటి శ్రీనివాసరావు, జగదీష్, దేశప్ప, చావా లక్ష్మీనారాయణ , వై.సూర్యనారాయణ, వెంకట్ రెడ్డి చారి, సోమశేఖర్, సిద్దారెడ్డి బి.వి.రమణారెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఘనంగా ఇంజనీర్స్ డే...

**ఇల్లందు అర్బన్ , సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియా వై.సి.ఓ.ఎ.క్లబ్ లో మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా జియం కృష్ణయ్య మోక్ష గుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళిర్పించారు. అనంతరం జి.ఎం. మాట్లాడుతూ, మైనింగ్ మరియు ఇతర రంగాలలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అత్యున్నత పురస్కారం భారత రత్న గ్రహీత విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించే ఇంజనీర్ అన్నారు. అలాగే ప్రపంచ స్థాయిలో తన ప్లానింగ్ ద్వారా ఎన్నో కట్టడాలు నిర్మించారని అవి ఇప్పటికి చెక్కు చెదరలేదని కొనియాడారు. భారత బ్రిటీష్ సామ్రాజ్యం, ఆయన చేసిన సేవలకి గాను నైట్ బిరుదుతో సత్కరించిందన్నారు. ప్రతి ఒక్క ఇంజనీర్ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ మేనేజర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగ. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ యస్వోటు జియం జాకీర్ హుసేన్, ఎజియం ఐఇడి గిరిధరరావు, వివో జె కే ఓ సి కృష్ణమోహన్, డిజియం పర్సనల్ అజ్మీరా తుకారాం, డి. జి. యం. సివిల్ రవికుమార్, డి. జి. యం. ఫైనాన్స్ మధుబాబు, ఇంజనీర్లు చెన్నయ్య వివిధ విభాగాల ఇంజనీర్లు అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ పంపిణి

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:**



వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో 202526 వ సంవత్సరానికి కేటాయించిన స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ ను జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ, క్రీడాకారులందరూ క్రీడలలో పాల్గొని తమయొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అదేవిధంగా ఉత్పత్తిలో కూడా టీం స్పిరిట్ తో పనిచేయాలని, కోల్ ఇండియా లో ప్రతిభ కనపరిచిన ఇల్లందు ఏరియా క్రీడాకారులను అభినందించారు. 202526 వ సంవత్సర్ర క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు జి.యం చేతులమీదుగా డ్రెస్ మేటిరియల్ పంపిణి చేసారు. అదేవిధంగా ప్రతిఒక్క క్రీడాకారులు స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ సకాలంలో అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ యస్వోటు జియం జాకీర్ హుసేన్, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి)యం.గిరిధర్ రావు, డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం (ఎఫ్ ఎ) మధు బాబు, ఏరియా స్టోర్ నాగేశ్వర్ రావు, ఏరియా పుర్చేసే అధికారి దిలీప్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, ఏరియా క్రీడా సమన్వయ కర్తలు కాలవల వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, కామరాజు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు మూడు రోజుల శిక్షణ తరగతులు

*దమ్మపేట, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని పట్వారిగూడెం ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్



దమ్మపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లకు "పోషణ బీ పడాయి బీ" పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. 15,16,17 తేదీలలో జరుగు ఈ శిక్షణలో పెరుగుల పర్యవేక్షణ, పూర్వ ప్రాథమిక విద్యా విధానంపై అంగన్‌వాడీలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాలు మహిళ శిశు సంక్షేమ అధికారిని కె హేమసత్య ఆధ్వర్యంలో నిర్వహించగా సెక్టార్ సూపర్‌వైజర్‌లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట గురుకులంలో ఇంజనీర్స్‌డే వేడుక

*దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*
స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం ఇంజనీర్స్ డే వేడుకను నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జరుపుకునే ఇంజనీర్స్ డే వేడుకను వైస్ ప్రిన్సిపాల్



ఎల్ ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రముఖ ఇంజనీర్ నాగబాబును ఘనంగా సన్మానించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కరచాలనం ఇస్తూ వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుక విద్యార్థులకు ఒక మోడల్‌గా నిలిచినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ విశ్వనాద్ కుమార్, రంగారావు, నరసింహారావులతో పాటు విద్యాసాగర్, సుమాంజని, టీచర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

*దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం మండలంలో పర్యటించారు. మండలంలోని దాతల సహకారంతో పాఠశాల, విద్యార్థులకు ఏర్పాటు చేసిన బెంచీలు, డిక్షనరీలను జారె ఆదినారాయణ చేతుల మీదుగా అందజేశారు. మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఉప సర్పంచ్ జూపల్లి ఉపేంద్ర బాబు తన తండ్రి జ్ఞాపకార్థం డిక్షనరీలను ఏర్పాటు చేయగా వాటిని విద్యార్థులకు ఎమ్మెల్యే జారె పంపిణీ చేశారు. అనంతరం ఉపేంద్ర బాబుని ఎమ్మెల్యే జారె శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా అదే గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ఎసిఎఫ్ ఆది, ఫ్రెండ్స్ చేయూత ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కొత్త బెంచీలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంఇఓ కీసరి లక్ష్మి ్మ, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎఐఈఈ పిజి ఫలితాల్లో వ్యవసాయ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*
భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) నిర్వహించిన అఖిల







భారత ప్రవేశ పరీక్ష (ఏఐఈఈ) (పీజీ)2025 ఫలితాల్లో స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. పలు విభాగాల్లో దాదాపు 50 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయగా మంచి ప్రతిభను కనుబరిచారని వ్యవసాయ కళాశాల సిబ్బంది తెలియ చేశారు. కళాశాలలో ఐకార్, జెఆర్‌ఎఫ్ శిక్షణ బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ అతిథి ప్రసంగాలు, పూర్వ విద్యార్థులతో చర్చ గోష్టి ఈ పరీక్ష తయారీలో ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. కళాశాలలో తాము నేర్చుకున్న పాఠ్యాంశాలు, క్షేత్ర స్థాయిలో పంటలు పండిరచినపుడు, వారు నేర్చుకున్న విషయాలు పరీక్ష తయారీకి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా జె హేమంత కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలు, ఇతర ప్రభుత్వ ప్రవేశ పరీక్షల తయారీకి అన్నీ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కృషి, పట్టుదల, చిత్తశుద్ది ఉండి ప్రణాళిక బద్దమైన కార్యాచరణను పాటిస్తే ప్రతి విద్యార్థి వారు అనుకున్న లక్ష్యాన్ని సాదిస్తారని ఆయన పేర్కొన్నారు. ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాలలోని ఇతర సంవత్సర విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉత్తమ ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డా జె హేమంత కుమార్, బోధన సిబ్బంది అందరూ అభినందనలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌కు సన్మానం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఇంజనీర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీవీఎస్ షోరూమ్ వద్ద లయన్స్ క్లబ్ అశ్వారావుపేట తరపున ఇంజనీర్స్ ఎఇఇ ఎల్ శ్రీనివాసరావును, పామాయిల్ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగబాబును ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య యొక్క ఇంజనీరింగ్ సేవ స్ఫూర్తిని ౭లెన్స్ క్లబ్ సభ్యులు కొనియారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, యూఎస్ ప్రకాష్‌రావు, కంచర్ల రామారావు, కంచర్ల రమేష్, కోటగిరి మోహన్‌రావు, బలమూరి సూర్యరావు, దూబుగుంట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.






## అంగన్‌వాడీల సమస్యపై ఎమ్మెల్యేకు వినతి

*దమ్మపేట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*
మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు సిఐటియు ఆధ్వర్యంలో



సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడియస్‌కు బడ్జెట్ లో తగిన నిదులు కేటాయించకుండ నిర్వర్యం చేయడానికి ఒక పద్దతి ప్రకారం తన విధానాలను రాష్ట్రం చేత అమలకు పూనుకుంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అందోళనలు నిర్వహించి ఐసిడియస్ రక్షి ంచుకోవాలని అన్నారు. నాలుగు ఏళ్ళ లోపు పిల్లలను ఫ్రీ ప్రైమరీ స్కూల్స్‌లో చేర్పిస్తే అంగన్వాడీ కేంద్రాలు మూత పడి పేదలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయుకులు సోయం సూరమ్మ, జయ, జ్యోతి, సుజాత పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాధికారి బీవీ రామాచారి

*కూసుమంచి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రతి సోమవారం, బుధవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బివి.రామాచారి



అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించబడుతున్న ఫిజియోథెరపీ క్యాంప్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బివి.రామాచారి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేయబడినదే భవిత కేంద్రం అని తెలిపారు. ఈ కేంద్రంలో సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అందించడంతో పాటు, వారి మానసిక, శారీరక ఎదుగుదలకు సహాయం చేస్తారని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు వసతులు, అవసరమైన స్టడీ మెటీరియల్స్, ఫిజియోథెరపీ వంటి సదుపాయాలను కల్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి కళ్యాణి, ఫిజియోథెరపిస్ట్ గోపి నాగలక్ష్మి ్మ, సిఆర్పి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుడుగా జర్నలిస్టులు

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

*కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, అటువంటి వారిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి)మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల ప్రెస్ క్లబ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు. ఇటీవల కొనిజర్లలో యూరియా కోసం



రైతులు పడుతున్న ఇబ్బందులను న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీ న్యూస్ ప్రతినిధి వెన్నబోయిన సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు, లైవ్ టెక్నీషియన్ లపై పోలీసులు అడ్డుకొని అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విలేకరుల బాధ్యత అన్నారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వ్యక్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక శివాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ, కొండపల్లి వెంకటేశ్వర్లు, అనంతారపు వెంకటాచారి, పాలిక శ్రీనివాస్, తేళ్ల శ్రీనివాసరావు, భానోత్ బాలు నాయక్, పగడాల నాగేశ్వరరావు, బాదావత్ రాము నాయక్, కందుల ప్రసాద్, జంగా నరేష్, కేతిమల్ల సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఖమ్మంలో జరుగు సభను జయప్రదం చేయండి

*!వైరా సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కార్ నియంతృత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కొరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను విభజిస్తూ పరిపాలిస్తున్న పాలకులపై పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం వైరా మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం వైరా బోడపూడి భవనంలో పార్టీ మండల నాయకులు బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని విభజించు పాలించు



సిద్ధాంతం అమలు చేస్తూ ప్రజలను విభజించి చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ సభ జరుగుతుందని, పార్టీ శ్రేణులు, వామపక్ష, ప్రజాస్వామ్యక వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎం.ఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, వెంటనే అధికారులు ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడా షరాబంది, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, వేంపటి రాజా, కారుమంచి జయరాజు, నర్వనేని చిన్న సత్యనారాయణ, షేక్ ఖాసిం, రామాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## దేశ భవిష్యత్తుకు "యువత "శక్తి భాగస్వాములు కావాలి...

*కొణిజర్ల సెప్టెంబర్ 15ప్రభాత వార్త:*

దేశ భవిష్యత్తు బంగారు బాటలు వేయాలంటే యువత ఉన్నత చదువులతో పాటు, అన్ని రంగాల్లో సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలతో ముందుకు పయనించి గొప్ప శక్తి భాగస్వాములు కావాలని సిపిఎం జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్బండారు రమేష్ ఆకాంక్షించారు. చిన్న మునగాల గ్రామంలో మాట్లాడుతూ యువత సృజనాత్మకతకు పునాది వంటి వారని, దాన్ని సాకారం చేసుకోవాలంటే, విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదివి, ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడంతోపాటు, సమాజ ప్రగతి శక్తి చోదకాలైన సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య వైద్య రంగాల్లో ప్రవేశించి, విప్లవాత్మకమైన, సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలను ఆవిష్కరించి, దేశ భవిష్యత్ తరాలకు అందించే శక్తి భాగస్వాములుగా ఎదగాలని ఆకాంక్షించడంతోపాటు, యువతకు దిశా నిర్దేశం చేశారు. నాటి స్వతంత్ర పోరాట సాధనలో ఆంగ్లేయుల చేతిలో మొట్టమొదటిగా ఉరి తీయబడ్డ కర్తార్ శరబ్ సింగ్, తో పాటు భగత్ సింగ్, అల్లూరి సీతారామ రాజు లు వంటి యువకుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర పోరాటానికి దేశ ప్రజలను సంఘటితం చేసిన వీరఘనత వారిదని కొనియాడారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అవలంబించక మత్తు, వ్యసనాలకు బానిసల వడమే కాక కొందరు ఉన్మాదులుగా మారి హత్యలు, అత్యాచారాలు, దోపిడి దొంగతనాలు వంటి నేరమయ జీవితానికి అలవాటు పడి, సంఘ విద్రోహ శక్తులుగా మారుతూ, ఉండడం దురదృష్టకరం అన్నారు, విద్యార్థి దశ నుండే వారికి ఉన్నత విద్య అందేలా పటిష్టమైన చర్యలు చేపట్టి దేశ భవిష్యత్



తరాలకు యువత పునాదిగా ఉండేలావారిని తీర్చిదిద్దేలా, కృషి చేయాలని కోరినారు. యువకులైన ప్రతి ఒక్కరూ ఉన్నతంగా చదివి, ఉన్నత పదవులు అధిరోహించి, సన్మార్గంలో నడుస్తూ భావితరాలకు దిక్సూచిగా ఎదిగి, దేశ ప్రగతికి పాటుపడాలని ఆకాంక్షించారు. డివైఎఫ్ఐ నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శు లుగా గుడిమళ్ల మధు, గమిడి నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతనిప్పు నరసింహారావు కంపసాటి శివ, తాత శేషయ్య, పాపగంటి ఆశీర్వాదం, గుడిమాళ్ళ దానెష్, కాస్తాల సురేష్ తాత నగేష్, పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజన విద్యార్థినికి అరుదైన గౌరవం

## గోల్డ్ మెడల్ ప్రకటించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ

*కారేపల్లి, సెప్టెంబర్ 15: ప్రభాతవార్త*

తొడిదల గూడెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన విద్యార్థినికి ఎట్టి ప్రియకు అరుదైన గౌరవం దక్కింది. బీఈడీలో యూనివర్సిటీ స్థాయి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకుగాను మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రియకు గోల్డ్ మెడల్ అవార్డును ప్రకటించింది. మారుమూల గిరిజన గ్రామం ఆదివాసి కుటుంబంలో జన్మించిన ప్రియ తండ్రి ఎట్టి రమణ చిన్న తనలోనే మృతి చెందాడు. అప్పటి నుండి ఆమె తల్లి ఎట్టి కోటేశ్వరి కూలి పని



చేసుకుంటూ ప్రియను చదివించింది. ప్రియ ఒకటి నుండి 8వ తరగతి వరకు ఇల్లందు సింగరేణి కాలరీస్ పాఠశాలలో, 9,10 తరగతులు గుండాల మండలం కాంచనపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్ ఇల్లెందులోని గిరిజన గురుకుల కళాశాలలో, డిగ్రీ ఖమ్మం జిల్లా తనికెళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో, బీఈడీ నల్గొండలోని డీవిఎం కళాశాలలో (కౌన్సిలింగ్ ద్వారా ప్రభుత్వ కోటాలో), పోస్ట్ గ్రాడ్యుయేట్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్(హన్మకొండ) లో అభ్యసించింది. పేద గిరిజన ఆదివాసి బిడ్డ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బంగారు పతకం సాధించడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు ప్రియను అభినందించారు.




## బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన స్నేహితులు

*కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*



కారేపల్లి గ్రామానికి కి చెందిన తురక సర్వేశ్వర రావు (41) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తనతో పాటు విద్యార్థి దశలో స్నేహితులుగా ఉన్న పలువురు కుటుంబానికి బాసటగా ఉండాలని భావించారు. దీని కనుగుణంగా 2000, 2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన మృతుడి స్నేహితుల బృందం సోమవారం కుటుంబానికి చేయూత అందించారు. వాట్సాప్ వేదికగా స్నేహితులు తలా కొంత నగదు వేసుకొని మొత్తంగా వచ్చిన రూ.14,600 లు కుటుంబ సభ్యులకు అందించారు. చదువుకునే సమయంలో సర్వేశ్వరరావు స్నేహితులతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిట్టబోయిన శ్రీనివాసరావు, పెద్దమ్మ మల్లేష్, కేలోతు నరేష్, జూపల్లి వెంకటరమణ, షరీఫ్, జంగా మధు పాల్గొన్నారు.

## పోలంపల్లి తండా రహదారిని బిటిగా మార్చాలి



*కారేపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త*

పోలంపల్లితండా రహదారిని బీటీ రోడ్డు గా మారిస్తే గిరిజన గ్రామాలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తేజ నాయక్ అన్నారు. పోలంపల్లి గ్రామంలో సోమవారంసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఖమ్మం డివిజన్ నాయకుడు. గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ ఇటీవల భారీ తుఫాన్ వర్షాలకు రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని ఆయన అన్నారు. దసరా జాతర సందర్భంగా ట్రాఫిక్ ను ఈ రహదారి మార్గం ద్వారా మళ్ళీ ఇస్తారన్నారు అయితే రహదారి రాళ్లు తేలడంతో వాహనదారులు తరచు ప్రమాదాలకు గురవుతున్నారు. కోట మైసమ్మ దేవస్థానం దసరా సందర్భంగా రోడ్డు మార్గాలు ట్రాఫిక్ లో వన్ వే మార్గాలు చేపడతారన్నారు. అయితే కానీ ఈ రహదారికి మరమ్మతు చేయించి రాబోయే దసరాకు దేవాదాయ చైర్మన్ పట్టాభి రామారావు ఈవోసింగరేణి జిఎం గౌరవ వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లు జోక్యం చేసుకొని రోడ్డును తాత్కాలికంగా పనులు మరమ్మతు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోపోలంపల్లి గ్రామ పెద్దలు తాటి పాపారావు. భూక్య నాగరాజు. గణేష్. హరిదాస్ కాంతమ్మ. తదితరులు పాల్గొన్నారు

## వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ పెంచాలి

*వైరా సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతఎన్నికల సమయంలో వికలాంగులకు చేయూత పెన్షన్ దారుల సమాజానికి ఇచ్చిన హామీని అమలు చేయని రేవంత్ రెడ్డి రాజీనామా చేసి ఇంటికెళ్లాలని డిమాండ్ చేశారు. ధర్నా ముట్టడికార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కారుమంచి వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీ చేయూత పెన్షన్ దారుల 2000/ రూపాయల పెన్షన్ 4000/ కు పెంచాలి వికలాంగుల రూ 4000/ పెన్షన్ ను రూ 6000/ కి పెంచాలీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఈరోజు వరకు కూడా రేవంత్ రెడ్డి మాట్లాడిన మాట నిలబెట్టుకోకుండా తప్పించుకోని తిరుగుతున్నారు. తక్షణమే అమలు చేయకపోతే వికలాంగులు మరియు చేయూత పెంచినదారుల చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కిరాల సుజాత, అంజలి ఆదినారాయణ, ఇండ్ల వెంకటినల్లగట్ల, నాగేశ్వరరావు, కోట కోటేశ్వరరావు, మాగంటి బాబు, అయినాల కనక రత్నం, వికలాంగులు చేయూతపెన్షన్ దారుల సంఘాలు నాయకులు పాల్గొన్నారు..

# రైతులను నిండా ముంచిన కల్తీ వరి విత్తనం...

**- కల్తీ విత్తనాల బారిన కందుకూరు భరణిపాడు**

**- మర్లపాడు గ్రామాల రైతులు..**

**- 2వేల ఎకరాల్లో వెయ్యి మంది రైతులకు నష్టం..**

**- కల్తీ వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే...**

*సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*





నకిలీ ఎరువులు కల్తీ వరి విత్తనాలను విక్రయిస్తున్న డీలర్లపై, విత్తనాలు తయారు చేసే కంపెనీలపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని ఆదేశాలు ఇచ్చినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏదో ఒక మూలన రైతుల్ని ఆయా షాపుల డీలర్లు, విత్తన కంపెనీ లు మోసం చేయక తప్పడం లేదు. తాజాగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ఏం సూరూమండలం, కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాలకు చెందిన రైతులను వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 2782 రకంవరి విత్తనంరైతులను నిలువునా ముంచిన వైనం వెలుగు చూసింది. పై గ్రామాలకు చెందిన సుమారు 1500 మంది రైతులు దాదాపు రెండు వేలఎకరాలకు పైగా ఈ వరి వంగడం షాపులడీలర్ల మాటలు విని పంట సాగు చేశారు. వాస్తవంగా ఈ పంట 150 రోజులకి దిగుబడి రావాల్సి ఉండగా, కేవలం 80 రోజులకే వరి కంకులు పొట్ట దశకు వచ్చి ఈనడంతో ఈ వరి విత్తనంకల్తీదిగా రైతులు గుర్తించి ఆశ్చర్యపోయారు. ఈ విత్తనం నాటటానికి ఎకరానికి 20 నుంచి 25 వేల వరకు ఖర్చు చేసి రైతులు సాగుచేసిన ఈ పంట అనుకున్న టైం కన్నా ముందుగా 30 నుంచి 40 కల్తీ విత్తనం కలవడం వల్ల వరి వీనటంతో ఈ విత్తనం వల్ల లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ఐదు షాపుల నుంచి రైతులకు పంపిణీ చేసిన విత్తనం**

వరుణ్ అగ్రిటెక్ కంపెనీ బిపిటి 27 82 వరి వంగడం విత్తనాన్ని సత్తుపల్లి పట్టణంలోని పార్థసారథి ట్రేడర్స్,టీఎస్ ఆగ్రోస్ నారాయణపురం, అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ ట్రేడర్స్, కందుకూరు గ్రామంలోని ధనలక్ష్మి, శ్రీలక్ష్మి ట్రేడర్స్ దుకాణాల నుంచి కందుకూరు భరణ పాడు మర్లపాడు గ్రామాలకు చెందిన రైతులకు ఈ వరి వంగడం విత్తనాల్ని రైతులకు సరఫరా చేసినట్లు వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏవో రామ్మోహన్ రావులు సోమవారం ప్రభాతవార్త కు తెలిపారు. రైతుల నుంచి ఎవరెవరికి ఎన్ని ఎకరాలు ఈ వరి వంగడం వల్ల నష్టం జరిగింది వివరాలు తీసుకుంటున్నామని, రైతుల దగ్గర నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా వరంగల్ శాస్త్రవేత్తల ద్వారా కల్తీ జరిగిన ఈ వరి పంటలను పరిశీలించి ర్యాండంగా సేకరించి పరీక్షలకు పంపనున్నట్లు వారు తెలిపారు.

**- వరి పంటలు పరిశీలించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏం సూర్ మండలం కందుకూరు భరణిపాడు మర్లపాడు గ్రామాల్లో కల్తీ వరి వంగడాలు సాగు చేసి నష్టపోయిన బాధిత రైతుల వరి పొలాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు, సత్తుపల్లి ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. రైతులకు ఈ కల్తీ వరి వంగడం వల్ల జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలన చేసి నివేదికను తెప్పించుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధిత రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే దంపతులు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కల్తీ విత్తనాలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం ద్వారా తగు చర్యలు తీసుకోవడానికి వెనకాడే ప్రసక్తి లేదని ఆమె అన్నారు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో రాజారావు, ఏవో రామ్మోహన్రావు, తాసిల్దార్ మాణిక్యరావు, ఎస్సై కవిత, కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్మోహన్రావు, ఫైజుద్దీన్, చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు అనధికారులు రైతులు పాల్గొన్నారు.

# నైజాం నవాబును గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులది...

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి**

*సత్తుపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*



భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శం అని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో కొరసా జోగయ్య పెంటమ్మ ల స్థూపం వద్ద సోమవారం జెండా ఆవిష్కరించి వారి చిత్రపటాలకు పూలమాలు లేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముద్దమయుద్ధం లాంటి ఎందరో మహానీయులు ఆనాటి నైజామును గద్దె దించటానికి సాగించిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణలో సామాన్య ప్రజలను సైతం సైదులుగా చేసి బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజల చేత వీర తెలంగాణ విప్లవ విరోచిత పోరాటం వలన నైజాం నవాబును గద్దె దింపి న చరిత్ర కమ్యూనిస్టులు అని అన్నారు. 4500 మంది కమ్యూనిస్టుల రక్తతర్పడంతో పది లక్షల ఎకరాల భూమిని చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య లాంటి సామాన్య ప్రజలను సైతం అసమానులుగా మార్చి సాగించిన వీరోచిత పోరాటం ఎన్నటికీ మరువజాలదని అట్టి పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకువరుసుసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం మరింత ఎక్కువగా ఏర్పడిందని ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం నీ తరానికి అర్థమవుతుందని రానున్న కాలంలో కమ్యూనిస్టులకు ప్రజలు బ్రహ్మరథం పడతారని అతి తొందరలోనే జరుగుతుందని సాయుధ పోరాటంలో పాల్గొనే జైలు పాలైన కొరసా జోగయ్య పెంటమల జీవితాలు ఎన్నటికీ ఆదర్శప్రాయం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు పోటు కళావతి దండు ఆదినారాయణ ఫోటో పూర్ణ చంద్ర రావు సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కె రంజాన్ బి సిపిఐ మండల కమిటీ సభ్యులు కొనసా వెంకటమ్మ టౌన్ కమిటీ సభ్యులు ఎర్ర జల రాజశేఖర్ కోలేటి వెంకటేశ్వర్లు మోహన్ మాధవి చెరుకుపల్లి శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య తాటి రాజు యువజన సమాఖ్య కన్వీనర్ ఎస్ కే హమీద్ లక్ష్మమ్మ రమణ రాజు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో నగదు రహిత లావాదేవీలకు శ్రీకారం

*కల్లూరు, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*

కల్లూరు లోని స్వయం సహాయక సంఘ సభ్యులకు ,నగదు రహిత లావాదేవీలకు శ్రీకారం చుట్టినట్లు ఐకెపిఎపిఎమ్ అశోక రాణి తెలిపారు. మూడు రోజులు పాటు మండల సమైక్య ,గ్రామ సమైక్యలు స్వయం సహాయక సంఘ సభ్యులు బ్యాంకు కు చెల్లించకుండా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రుణాలు రికవరీలు చెల్లించేందుకు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్లు ఆమె పేర్కొన్నారు. 23 గ్రామపంచాయతీలలో 29 గ్రామ సమైక్యలలో 1058 గ్రూపులలో 59 కోట్లు లావాదేవీలను మండలంలో డిజిటల్ లావాదేవీలు కొనసాగించేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. టచ్ ఫోన్ ద్వారా ఈ లావాదేవీలను కొనసాగిస్తూ పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏపీఎం పేర్కొన్నారు. సిసి , వివోఏ, వివోలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.




# విద్యార్థిని కొట్టిన విషయంపై తహశీల్దార్ విచారణ

*పెనుబల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :*



హాస్టల్ విద్యార్థులను హాస్టల్ వంట మనిషి దారుణంగా కొట్టిన విషయం తెలుసుకున్న పెనుబల్లి తహశీల్దార్ నారాయణ మూర్తి సోమవారం విచారణ చేపట్టారు. పెనుబల్లి మండలం వీఎం బంజర్ ఎస్సి హాస్టల్ లో ఉంటున్న పిల్లలు అడుకుంటున్నారన్న నెపంతో వంట మనిషి రమేష్ గదిలోకి తీసుకెళ్లి దారుణంగా కొట్టాడని పిల్లలు తల్లిదండ్రులకు తెలిపారు. వారు వచ్చి అడగడంతో నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహశీల్దార్ నారాయణ మూర్తి విచారించారు. హాస్టల్ కి వెళ్లి వార్డెన్ ను , కుక్ లను విచారించి వివరణ కోరారు. పిల్లలను కొట్టె అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. మరో సారి ఇలా జరిగితే పై అధికారులకు రిపోర్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల పట్ల సహనంతో వ్యవహారించాలని సూచించారు. ఈ ఘటనపై విచారణ జరిపి వంట మనిషిపై చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ ని ఆదేశించారు. తహశీల్దార్ నారాయణ మూర్తికి వార్డెన్ వెంకటేశ్వారావు వివరణ ఇచ్చి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఘనంగా ప్రజానాట్య మండలి డివిజన్ మహాసభ

*పెనుబల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:*




పెనుబల్లి మండలంలో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభ కళాకారులు కండే.సత్యం పరిగడుపు.రాములు అధ్యక్షత న వియ్యం బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజానాట్యమండలి జెండాను డివిజన్ అధ్యక్షుడు కండే.సత్యం ఆవిష్కరించగా, ప్రజానాట్యమండలి కళాకారుడు తాండ్ర.రాజేశ్వరరావు ప్రారం భ గీతం ఆలపించారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల. విటల్ రావు సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నాడు దేశ స్వరాజ్యం కోసం నుండి తెలంగాణ సాయుధ పోరాటం తరువాత తెలంగాణ ఆవిర్భావం కోసం కళాకారుల కృషి అమోఘమైంది అన్నారు. వారి జీవితాలు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి పోతున్న పాలకులు పట్టించుకోకపోవడం లేదన్నారు. ప్రభుత్వం కళాకారులకు పెన్షన్ సౌకర్యంతో పాటు ఇళ్ల స్థలాలు నిర్మించుకునేందుకు ఇల్లు కల్పించాలన్నారు. మరుగున పడుతున్న కళలను , కళారూపాలను బ్రతికించుకునేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు జిల్లా అధ్య కార్యదర్శులు వేముల సదానందం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళాకారులు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ నారాయణమూర్తికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు గుణగంటి లక్ష్మీనారాయణ, భోగి మోహన్ రావు , మిట్టపల్లి నాగమణి, ప్రజా సంఘాల నాయకులు గాయం తిరుపతిరావు, తడికమల్ల చిరంజీవి, చిట్టి మొదల కృష్ణయ్య పాల్గొన్నారు

# టార్చ్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఎంఓయు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

టార్చ్ (టీమ్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ అండ్ హెరిటేజ్)తో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఎంఓయు చేసుకున్నట్లు ఆడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు టార్చ్ సెక్రెటరీ అరవింద్ ఆర్య సమక్షంలో ఎంఓయు పత్రాలు పరస్పరం మార్చుకోవడం జరిందని స్థానిక విలేకరులకు ఆమె చెప్పారు. దీని వల్ల టార్చ్ సంస్థ ద్వారా నిర్వహించే చరిత్ర, పురావస్తు శాస్త్రానికి సంబంధించిన సెమినార్లు, వర్క్‌షాప్‌లు, సమావేశాలు, ప్రదర్శనలు, మ్యూజియాల సందర్శనలు, క్షేత్ర సందర్శన తదితర వాటిలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించడానికి తోడ్పడుతుందని ఆమె చెప్పారు. అదే, విధంగా కళాశాలలో చారిత్రక, పురావస్తు ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన వస్తు సంపద పునరుద్ధరణ కోసం టార్చ్ సంస్థ రూపొందించిన ప్రాజెక్టులలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రధానంగా తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వారసత్వం వంటి అంశాలపై ప్రముఖ విషయ నిపుణులచే గెస్ట్ లెక్చర్స్ ఆన్‌లైన్ లో మరియు ఆఫ్‌లైన్ లో నిర్వహిం చడానికి టార్చ్ ద్వారా తొడ్పాటు అందుతుందన్నారు. చారిత్రక, పురావస్తు ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై కాలానుగుణంగా విద్యార్థులకు అవగాహన పెంచుకోడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిల్పి రఘువీర్ స్థపతి, శ్రీనివాస్ పసుమర్తి, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వెంకటేశ్వర రెడ్డి, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ ఆర్. వెంకట్రాజమ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్. శ్యాం ప్రసాద్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# నిజాం నవాబు, రజాకార్ల ను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్టులదే

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :*

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం, రజాకార్ల ను తరిమి కొట్టిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీదేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని కర్ణాటక కృష్ణయ్య భవన్ నందు మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద చిత్రపటం కు ఆయన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో భాగం హేమంతరావు మాట్లాడుతూ నిజాం నవాబు, రజాకార్లను, జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణ రెడ్డి, బద్ధం ఎల్లారెడ్డి, మగ్దూం మోహినోదన్ పిలుపు తో ప్రజాలంతా నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర నేటితరం విద్యార్థులకు తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆనాడు కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్యను పట్టిస్తే రూ.10వేలు బహుమతిగా ఇస్తామని అప్పటి నిజాం ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. రజాకార్ల కు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటంలో తన వంతు పాత్రను పోషించిన గొప్ప నాయకుడు కర్నాటి కృష్ణయ్య అని ఆయన కొనియాడారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో క్రియాశీలక పాత్ర ను పోషించిన ఘనత కర్నాటి కృష్ణయ్యదేనని అని ఆయన చెప్పారు. అమరజీవి కర్నాటి కృష్ణయ్య ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాసరావు, మండల కౌన్సిల్ సభ్యులు చావ గణపతి రావు, ఆలేటి మహేష్, తమ్మిశెట్టి మమత, కుంచం బిక్షం, బాలిన కృష్ణంరాజు, కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్, రావెళ్ళ కృష్ణయ్య, వల్లాల కృష్ణ, వాసంశెట్టి వెంకటేశ్వర్లు, అనంత పుల్లయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, చిలువేరు రేణుబాబు, కనకబండి కృష్ణయ్య, చెన్నబోయిన మల్లయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# 21 రెవెన్యూ గ్రామాల్లో 16 మంది పాలన అధికారులు బాధ్యతలు స్వీకరణ.

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 15(ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దృఢ సంకల్పంతో ఎప్పటినుంచో రైతుల వివాదాల్లో ఉన్న భూములను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం ధరణి పేరుతో తీసుకొచ్చిన భూ సమస్యల పరిష్కారం రైతులకు న్యాయం జరగట్లేదనె ఉద్దేశంతో, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రైతుల శాశ్వత భూ సమస్యల పరిష్కారం కోసం వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన భూ సమస్యల కోసం భూభారతి పేరుతో తెలంగాణ రాష్ట్రంలో మేల్కొల్పిన భూభారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యల పరిష్కారం అవుతున్నాయని, దానిలో భాగంగానే గత ప్రభుత్వం రద్దుచేసిన విఆర్వో వ్యవస్థను మళ్లీ భూభారతిలో సమస్యలు పరిష్కారం కావాలంటే వీఆర్వోలను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయించిందని, దానిలో భాగంగానే సోమవారం తిరుమలాయపాలెం మండలంలో 40 గ్రామ పంచాయతీల గాను మొత్తం 21 రెవెన్యూ గ్రామ పచాయతీల పరిధిలో 16 మందిని పాలన అధికారులుగా నియమించగా 15 మంది పాలన అధికారులు ఈరోజు తాసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారని తాహసిల్దార్ తెలిపారు. పాలన అధికారులు నిర్వహించాల్సిన విధులు గ్రామస్థాయిలో పాదదర్శకంగా రెవెన్యూ పహానీల నమోదు, అన్ని ఆ రెవెన్యూ పరిధిలోని అసైన్ భూములు వక్ఫ్‌బోర్డ్ భూములు, దేవదాయ శాఖ భూములు, వంటి ఎలాంటి ప్రభుత్వ భూములు ఉన్న వాటిని భూ రికార్డులలో పొందుపరచుట. గత ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టుల కోసం కాలువలలో చెరువులలో కుంటలలో నీటి వరుణుల కింద భూ సంరక్షణ భూముల రికార్డులను అన్యక్రాంత కాకుండా భూ రికార్డు నమోదు చేయుట. గత ప్రభుత్వం పేద ప్రజలకు జీవన ఉపాదల కోసం కేటాయించిన ప్రభుత్వ భూముల వివరాలు పొందుపరచుట. ప్రభుత్వ భూముల్లో నెలకొల్పిన పరిశ్రమలు పొందుపరచుట. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం కాకుండా పరిశ్రమల వివరాలు నిక్షి ప్తపాతంగా పొందుపరచాలని వారికి సూచనలు ఇచ్చారని తహసిల్దార్ లూథర్ విలన్స్ తెలిపారు.






# ఆలయం నిర్మాణానికి ఎన్నారై దంపతులు లక్ష విరాళం

*కూసుమంచి, సెప్టెంబర్ 15 (ప్రభాతవార్త) :*

పట్టణాల్లో స్థిరపడినా సరే జన్మనిచ్చిన ఊరిపై మమకారం చూపుతున్నారు కూసుమంచి గ్రామస్తులు. కూసుమంచి మండల కేంద్రంలో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ఆలయంలో భాగస్వామ్యం అయ్యేందుకు కూరపాటి వీరయ్య



కుటుంబం ముందుకు వచ్చింది. అద్భుతమైన రాతి శిల్పాలతో నూతనంగా నిర్మిస్తున్న సీతారామ ఆలయం నిర్మాణం కోసం ఖమ్మంలో స్థిరపడిన వ్యాపారవేత్త, కూసుమంచి వాసి కూరపాటి వీరయ్య కుమారుడు కూరపాటి కిషోర్ కుమార్ కోడలు మాధవి దంపతులు (ఎన్ఆర్ఐ) ఆలయ నిర్మాణం కొరకు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు సంబంధిత చెక్ ను సోమవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రవీందర్ రెడ్డి, సభ్యులు దామోదర్ రెడ్డి, చెన్న నాగన్న, వీరవెల్లి వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, మాదాసు ఉపేందర్ రావు, చెన్నమోహన్ రావు, భారి వీరభద్రం, అర్వపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, చైర్మన్ ప్రదీప్ రెడ్డి, గుండా శ్రీధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అర్వపల్లి జనార్దన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, ఖగేందర్ గౌడ్, వెంగళరావు, తంగెళ్ల చంద్రయ్య, విజయ్ పాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి

### మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి!! వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:*

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టడమే సిపియం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి ఇచ్చే ఘనమైన నివాళి అని నేలకొండపల్లి మండల సిపియం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి వెల్లడించారు. సోమవారం బోదులబండ గ్రామంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, సిపియం నాయకులు చింతలపాటి భాస్కర్ అధ్యక్షతన జరిగిన సభలో మండల సిపియం కార్యదర్శి కే.వి.రామిరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు అడ్డుకట్ట వేయడంలో సీతారాం ఏచూరి విశేషమైన కృషి చేశారన్నారు. బిజెపి మతోన్మాదాన్ని ఎదుర్కోవడంతోపాటు భారత రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడేందుకు లౌకిక పార్టీలను ప్రజలను ఐక్యం చేయడంలో ఏచూరి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. నేడు సీతారాం ఏచూరి లేకపోవడం సిపియం పార్టీ అభివృద్ధికి, జాతీయ రాజకీయాలకు తీరని లోటన్నారు. సీతారాం ఏచూరి పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, నాయకులు అనంతు ఎల్లయ్య, పొట్టపింజర పుల్లయ్య, గుండు వీరభద్రం, ముంద్రా మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చింతలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.



# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి






**- డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి**

**- నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 15 – ప్రభాతవార్త:

ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలని, డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలనినెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఫిర్యాదుదారుని నిరసన

**కమిషనర్ తక్షణ స్పందన**

**ప్రజావాణి సభలో ఆకస్మిక నిరసన**

**నేలపై కూర్చొని ఆవేదన వ్యక్తం**

**సమస్య విన్న కమిషనర్ హామీ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త , సెప్టెంబర్ 15:

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక ఫిర్యాదుదారుడు ఆకస్మి కంగా నిరసనకు దిగిన సంఘటన చోటు చేసుకుంది. తాను చేసిన పిర్యాదును పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కార్యక్రమం మధ్యలోనే నేలపై కూర్చొని నిరసన తెలిపాడు. అకస్మాతుగా జరిగిన ఈ సంఘటనతో గ్రీవెన్స్ లో పాల్గొన్న అధికారులు, ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఈ పరిణామం గమనించిన మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించారు. ఫిర్యాదుదారుని దగ్గరికి వెళ్లి సమస్యను ఓర్పుగా విన్నారు. ఆయనకు "మీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తాం. ఎవరూ నీ సమస్యను నిరక్ష్యల్ల చేయరు అని హామీ ఇచ్చారు. దీంతో ఉద్రిక్తత తగ్గి, నిరసనకు దిగిన వ్యక్తి శాంతించాడు. అధికారికంగా ఫిర్యాదు స్వీకరించి సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఇతర పౌరులు కమిషనర్ వేగవంతమైన స్పందనను ప్రశంసించారు.

# ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 28 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు సరఫరా, కనీస మోళిక సదుపాయాల కల్పన చేయాన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ నందు 287 మంది అభ్యర్థులకు ఓపెన్ ఎస్.ఎస్.సి. పరీక్షలు, రిక్కాబజార్ లోని జి.హెచ్.ఎస్. నందు 254 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని, ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి కె. రవిబాబు, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి మంగపతి రావు, పోలీస్, మునిసిపల్, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులే మార్కెట్‌కు మూలం

**నూతన మార్కెట్‌కు అన్ని వసతులు కల్పిస్తాం..**

**మద్దులపల్లి మార్కెట్‌ను కలిసి కట్టుగా అభివృద్ధి చేయాలి**

**మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాదబాబు**



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

వ్యాపారులే మార్కెట్‌కు మూలమని మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరి నాదబాబు అన్నారు. ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని మద్దులపల్లి మూర్కెట్ ఆవరణలో సోమవారం ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావవేశానికి జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి ఎం,ఎ అలీం హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం మంజూరై ఎట్టకేలకు పూర్తి చేసుకున్న మద్దులపల్లి మూర్కెట్‌ను వ్యాపా రులు, రైతులు కలిసి మరింత అభివృద్ధి చేయాల ని కోరారు. మద్దులపల్లి మూర్కెట్ అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏ మూర్కెట్‌కు లేనంతగా మద్దులపల్లి మార్కెట్‌కు అన్ని వైపులా జాతీయ రహదారులు ఏర్పాటు చేయడంతో రవాణా సౌకర్యాణికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశామన్నారు. మార్కెట్‌కు ఏర్పాటు చేసిన 100 అడుగుల రహదానికి అనుకొని మరో 150 అడుగుల వెడల్పు గల ప్రభుత్వం స్థలం ఉన్నదని దానిని వ్యాపారులకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యకక్రమంలో పొంగులేటి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణరావు,, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు జివై నరేష్, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, దిగుమతి శాఖ అధ్యక్షుడు దిరిశాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ముత్యం ఉప్పలరావు, మిర్చి శాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావు, కార్యదర్శి యడ్లపల్లి సతీష్, కోల్డ్ స్టోరేజీ శాఖ అధ్యక్షుడు గీత వెంకన్న ఈసీ సభ్యులు పాయల నాగేశ్వరరావు, కైలాసపు వేణుగోపాల్‌రావు, సుధీర్, తదిరతులు, కాంగ్రెస్ నాయకులు తమ్మినేని నవీన్, కందుకూరి వెంకటనారాయణ, బాబు, పంతులు నాయక్, గునుగంటి సురేష్, మద్దులపల్లి మార్కెట్ సెక్రటరీ అంజనేయులు పాల్గొన్నారు.